ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 06 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 152 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 23:09:45 వరకు నక్షత్రంశతభిష - 20:46:16 వరకు కరణంవణిజ - 10:55:14 వరకు, విష్టి - 23:09:45 వరకు పక్షంకృష్ణ యోగంశోభన - 23:22:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎట్టకేలకు దిగివచ్చిన మెటా

**ప్రధాని మోడీకి జుకర్ బర్గ్ క్షమాపణలు**

**కంటెంట్‌ల బూస్ట్‌కు డబ్బులు తీసుకున్నట్లు అంగీకారం**

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన వీడియో తొలగింపుపై మెటా దిగొచ్చింది. ఈ మేరకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్.. ప్రధాని మోదీకి బహిరంగ క్షమాపణలు చెప్పారు. సీఎస్ఏఎమ్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తిపై మిగతా 2లో..

## తమిళనాట తొలి బడ్జెట్ ప్రవేశ పెట్టిన విజయ్ ప్రభుత్వం

**'అన్నన్ సీర్ తిట్టమ్'నకు బడ్జెట్‌లో రూ.812 కోట్లు కేటాయింపు**

**పథకం కింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీర**

చెన్నై,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): తమిళనాడు ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. సీఎంగా మిగతా 2లో..

# జోక్యం చేసుకోండి

## తుమ్మడిహట్టి ప్రాజెక్టుకు అనుమతులు ఇప్పించండి..

**ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో ఆ రాష్ట్రానికి ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ఆయన కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి భేటీ అయ్యారు. గతంలో తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని వివరించారు. 152 మీటర్ల ఎత్తు వరకు బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా రాదని జల్‌శక్తి మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. తుమ్మిడిహెట్టి అంశంపై మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.**



తెలంగాణ-మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయండి

జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

పీఎంకు రాసిన లేఖ.. పీఎంవో స్పందనపై చర్చ..

చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ

అటవీ పర్యావరణ అనుమతలుపై భూపేంద్రయాదవ్‌తో చర్చ

న్యూఢిల్లీ,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): ప్రాణహితనదిపై తుమ్మిడిహెట్టిబ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావంపెద్దగా ఉండదని వివరించారు. జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్శక్తికి పంపిన లేఖ విషయాన్నిముఖ్యమంత్రి జల్‌శక్తి మంత్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టివద్ద148మీటర్ల నుంచి 152మీటర్లవరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అధ్యయనం మిగతా 12లో..

# పోలీసులు సంయమనం పాటించాలి

- నిరసనల వేళ కఠినంగా వ్యవహరించొద్దు
- శాంతియుత నిరసనలను ప్రోత్సహించాలి
- నిరసనలపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): జులై 20న జరిగిన 'మార్చ్ టు పార్లమెంట్' ఆందోళనల సందర్భంగా తలెత్తిన ఉద్రిక్తతలపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. రాళ్లు విసిరిన యువతపై కఠినంగా వ్యవహరించడం సరికాదని పేర్కొంది. పార్లమెంట్ వైపు దూసుకొచ్చిన మిగతా 2లో..

# అణ్వాయుధాన్ని సాధించనివ్వం

- త్వరలోనే హర్మూజ్ జలసంధి తెరుస్తాం
- ఒప్పందం కాదంటే ఇరాన్‌పై తీవ్రమైన దాడి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- అమెరికా ఒప్పందాన్ని ఉల్లంఘించింది
- దాడులు ఆగితేనే సాధారణ రాకపోకలు
- ఒమాన్‌తో మాకు చర్చలు మాత్రమే సరిపోవు
- హర్మూజ్ పై మరోమారు స్పష్టం చేసిన ఇరాన్



న్యూఢిల్లీ,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాత్కాలిక ఒప్పందంపై చర్చలు జరుగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్, ఒమన్‌లతో ఒప్పందం జరిగితే, త్వరలోనే హర్మూజ్ జలసంధి తెరుచుకుంటందని అన్నారు. ఒక వేళ ఇరాన్ ఈ ఒప్పందానికి అంగీకరించకపోతే, టెహ్రాన్‌పై తీవ్రమైన దాడి మిగతా 2లో..

# ఇంటర్ కాలేజీలకు ఎన్‌వోసి తప్పనిసరి

- ఎన్‌వోసిలను పరిశీలించగా నకిలీవని తేలింది
- ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్
- వీటిపై విచారణ కొనసాగుతుందన్న బోర్డు సెక్రటరీ
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ
- నో అబ్జెక్షన్ ఫైర్ సర్వీస్ పత్రాలు ఇంటర్ బోర్డుకు సమర్పణ
- 8 ఇంటర్ కాలేజీలపై చర్యలకు ఆదేశం



హైదరాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): ఇంటర్మీడియట్ కాలేజీలకు ఎన్‌వోసి కంపల్సరీ చేశామని ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డుకు వచ్చిన కొన్ని ఎన్‌వోసి లను హైడ్రాతో సంప్రదించి పరిశీలించగా, కొన్ని సర్టిఫికెట్లు బోగస్‌గా ఉన్నట్లు గుర్తించామన్నారు. హైడ్రాకు వచ్చిన దరఖాస్తుల వివరాలు ఇంటర్మీడియట్ బోర్డుకు అందడంతో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఫేక్ ఎన్‌వోసిల వ్యవహారంపై విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత ఎన్ని నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారనే విషయం స్పష్టమవుతుందని తెలిపారు. మిగతా 12లో..

## గోదావరి వరదలకు చెక్ పెట్టేందుకు నిర్ణయం

**వరదల నుంచి రక్షణకు కరకట్ట నిర్మాణం**

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): ప్రతి ఏడాది గోదావరి వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మిగతా 2లో..



# కడుపు రగులుతోంది

- తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులు రద్దుచేసే కుట్ర
- గోదావరి రివర్ బోర్డు ఎజెండాలో ఎపికి అనుకూల నిర్ణయాలు
- 18న జరిగే భేటీ ఉన్నా ఎందుకు నోరు మెదపడం లేదు?
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): ప్రాజెక్టులకు అన్ని రకాల అనుమతులు లభించిన తర్వాత వాటిని సమీక్షించి రద్దు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో సాధించిన తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే దిశగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. ఒక ఉద్యమకారుడిగా ఈ పరిణామాలను చూస్తుంటే తనకు కడుపు రగులుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు ఇచ్చిన ప్రాజెక్టులు రద్దు చేయాలనే ధైర్యం ఏపీకి ఎక్కడిదని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. మిగతా 12లో..

# క్షుద్ర పూజలపై హరీష్ వివరణ ఇవ్వాలి

**లీగల్ నోటీసులకు తగిన సమయంలో జవాబిస్తా**

**నిజామబాద్‌లో బోనాల ఉత్సవాల్లో మహేశ్ గౌడ్**



నిజామాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): తమిళనాడు, కర్ణాటకల్లో చేసిన పూజలపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టత ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. పూజల వివరాలను మీడియాకు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారని ప్రశ్నించారు. తమవద్ద హరీస్ పూజలపై ఆధారాలు ఉన్నాయని అన్నారు. మిగతా 12లో..


# జోరు వానలు

**క్యుములోనింబస్ మేఘాల ప్రభావం**

**భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ**

**హైదరాబాద్ సహ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

- కృష్ణానదికి పెరుగుతున్న వరద ప్రవాహం
- శ్రీశైలంలో భారీగా పెరుగుతున్న నీటిమట్టం
- జూరాల జలాశయానికి చేరుతున్న వరద
- 2 లక్షల 44 వేల క్యూసెక్కుల వరద చేరిక



హైదరాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): క్యుమిలోనింబస్ మేఘాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశమున్నదని వెల్లడించింది. హైదరాబాద్ సహ 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా కామారెడ్డి, మేడ్చల్-మలాజిగిరి, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రం భీం ఆసిఫాబాద్, మిగతా 2లో..

## తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం

హైదరాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): తెలంగాణలో డయల్ 112 సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఏ ఫిర్యాదుకైనా ఇక 112 ద్వారా సమాధానం వస్తుంది. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా 12లో..

**22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ**

# అన్యాయం జరగదు

**కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు**

**ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలి**

**అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి**

**22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలి**

**జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు**



హైదరాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను మిగతా 2లో..



# డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్-2026' గ్లోబల్ సమ్మిట్

**గ్లోబల్ సమ్మిట్‌కు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలి**

**సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి**

**భారీ పెట్టుబడుల ఆకర్షణకు గ్లోబల్ సమ్మిట్ వేదికగా నిలవాలి**

**తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి): డిసెంబర్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్-2026' గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అయ్యేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ మిగతా 2లో..

# సంపాదకీయం

## ఉదయనిధి బరితెగింపు విమర్శలు!

అధికారంలో ఉంటే పెసరం మాటలు..రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి. త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉ దయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉ దయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళ్లు రాకపోయినా పర్లేదు అక్కడ నీళు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచా రని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్టి స్టోరీ చెప్పడం తగదని వ్యాఖ్యానించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ తమిళనాడు అంతటికీ తెలుసంటూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉ దయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేడు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

## డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్-2026' గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ÷బిరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్?2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారం అత్యంత అవసరమని అన్నారు. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధికి గ్లోబల్ సమ్మిట్ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ÷లంగాణను అభివృద్ధి, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవన సముదాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రహదారులు, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలను సకాలంలో సిద్ధం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ÷ూష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను విస్తరించడం, ఉపాధి కల్పనను పెంపొందించడం, డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం వంటి అంశాలపై సమావేశంలో అధికారులు విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలు

మొదటిపేజీ తరువాయి..

మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నల్లగొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ అయ్యింది. ఈ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురువొచ్చు. కాగా, గడిచిన 24 గంటల్లో 4 మండలాల్లో 11.56 సెం.మీ నుంచి 20.44 సెం.మీ మధ్య వర్షపాతం నమోదైంది. 6.45 సెం.మీ నుంచి 11.55 సెం.మీ మధ్య 40 మండలాల్లో, 1.56 సెం.మీ నుంచి 6.44 సెం.మీ మధ్య 281 మండలాల్లో వర్షపాతం నమోదైనట్టు వాతావరణ కేంద్రం తెలిపింది.
అత్యధికంగా కామారెడ్డి జిల్లా పిట్లంలో 14.11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు పేర్కొంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపి భారీ వర్షాల కారణంగా కృష్ణానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా కృష్ణ నదిపై నిర్మించిన గుర్జాపూర్, యాదగిరి జిల్లా గూడూరు భీమా నదిపై ఉన్న గుగ్గల్ బ్యారేజీకి వరద నీరు పోటెత్తడంతో ఈ బ్యారేజీ 40 గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద జలాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా జూరాల ప్రాజెక్టు కు చేరుతుండటంతో నది పరివాహక ప్రాంతం జలకళను సంతరించుకుంది. నది పూర్తిగా నీటితో నిండిపోవడంతో తెలంగాణ-కర్ణాటక సరిహద్దులోని కృష్ణ బ్రిడ్జి కింద ప్రవహిస్తున్న వరద ప్రవాహం ఆహ్లాదకర దృశ్యాన్ని తలపిస్తోంది. ఈ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులతో పాటు ప్రయాణికులు కూడా బ్రిడ్జి వద్దకు చేరుకుని ఫొటోలు, వీడియోలు తీసుకుంటున్నారు. కృష్ణానదిలో ప్రవాహం రోజురోజుకు వరద ప్రవాహం పెరుగుతుందడడంతో జూరాల ప్రాజెక్టు అధికారులు ఎప్పటి కప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, వరద ఉధృతి కారణంగా నదిలో స్నానాలు చేయకుండా, చేపల వేటకు వెళ్లకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జోగులాంబ గద్వాల జిల్లా జూరాల జలాశయం నుంచి 2 లక్షల 44 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. 33 గేట్లు, తెరిచి 2 లక్షల 49 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జూరాల నుంచి వస్తున్న వరదతో కృష్ణమ్మ శ్రీశైలం వైపునకు పరుగులు పెడుతోంది. ప్రస్తుతం జూరాల నుంచి నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ , జూరాల కుడి, ఎడమకాలువలతో పాటు మిగిలిన అన్నీ కాలువలకు నీటిని విడుదల చేశారు. శ్రీశైలంలో ఇప్పటికే 107 టీఎంసీల నీరు చేరింది. అది పూర్తిగా నిండటానికి 108 టీఎంసీలు కావాలని అధికారులు తెలిపారు. ఇక శ్రీశైలం నిండితే నాగార్జునసాగర్‌కు నీటి విడుదల ప్రారంభం అవుతుంది. నాగార్జునసాగర్ నిండటానికి 170 టీఎంసీల నీరు రావాలి. ప్రస్తుతం జలాశయంలో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. ఖరీఫ్ ప్రారంభమై నెలదాటినా ఇంకా కాలువలకు నీరు వదలలేదు. ఇప్పుడు ఎగువ నుంచి ప్రవాహం రావడంతో రైతుల ఆశలు చిగురిస్తున్నాయి.మరోవైపు జూరాల సమీపంలోని ప్రముఖ బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని పుష్కర ఘాట్లు పూర్తిగా నీటమునిగాయి. అటు నిజాం కొండ చుట్టూ నీరు ఉ ండడంతో, వాటి అందాలు చూసేందుకు భక్తులు ఆలయానికి చేరుకుంటున్నారు. బీచుపల్లి జంట వంతెనల వద్ద నిజాం కొండను చుట్టుమట్టి వెళ్తున్న వరద చూపరులకు కనువిందు కలిగిస్తుంది. కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో భక్తులు, స్థానికులు అప్రమత్తంగా ఉ ండాలని అధికారులు సూచిస్తున్నారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు నదిలోకి ఎవరూ వెళ్లకుండా భద్రతా చర్యలు చేపట్టారు.

## పోలీసులు సంయమనం పాటించాలి

మొదటిపేజీ తరువాయి..

వారిపై పోలీసులు తగిన జవాబుదారీతనం ప్రదర్శించలేదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఎలా అదుపు చేయాలో పోలీసులకే బాగా తెలుసన్న ధర్మాసనం, శాంతియుత నిరసనలను ప్రోత్సహించాలని, పరిస్థితి చేయిదాటకుండా చూడాలని పేర్కొంది. ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా హింస మరింత పెరుగుతుందన్న ధర్మాసనం, నిరసనకారుల సమస్యలను విని శాంతియుత మార్గాలను ప్రోత్సహించాలని సూచించింది. ఇదే అంశంపై నిర్వాహకులపై చర్యలు కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ప్రధాన పిటిషన్‌తో ధర్మాసనం జత చేసింది.శాంతియుత ర్యాలీని ప్రోత్సహించడం ముఖ్యం. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలి. రాళ్లు విసిరిన యువతపై కఠినంగా వ్యవహరించవద్దు. యువత హింసకు పాల్పడకుండా ఉండేలా మనం జాగ్రత్తగా వ్యవహరించాలి. కౌన్సెలింగ్ ఇచ్చి శాంతింపజేయడమే ప్రభుత్వాల బాధ్యత. నిరసనకారుల సమస్యను వినడమే బలమైన ఆయుధం. ప్రభుత్వం వైపు నుంచి దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా హింస మరింత పెరుగుతుంది. దారితప్పిన మూకలు రాళ్లు రువ్వినా యువతను శాంతింపజేయడానికే చూడాలి. యువతకు కౌన్సెలింగ్ ఇవ్వాలి. యువత నిరసనలకు కారణాలను వినడమే అత్యంత శక్తిమంతమైన సాధనం. ప్రభుత్వం నుంచి వచ్చే తీవ్ర ప్రతిస్పందన సమాజంలో మంటలను మరింత పెంచుతుంది. వారి మాటలు వినండి, వారు ఎందుకు నినాదాలు చేస్తున్నారో అర్థం చేసుకోండి. అయితే, ఈ విషయాన్ని చట్టాన్ని అమలు చేసే సంస్థల విచక్షణకే వదిలేద్దాం. ఇలాంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో వారికి మనకంటే బాగా తెలుసని సూచించింది. అంతకుముందు నిర్వాహకులపై చర్యలు కోరుతూ మనీష్ కుమార్ సోలంకి దాఖలు చేసిన పిటిషన్‌పై ఆయన తరఫున న్యాయవాది రిజ్వాన్ అహ్మద్ హాజరై వాదించారు. “15 రోజులు గడిచిపోయాయి. మరి నిర్వాహకుల జవాబుదారీతనం సంగతేంటి? వారు ఒక ఛానల్ నుంచి మరో ఛానల్‌కు వెళ్తూ రెచ్చగొట్టే ప్రకటనలు ఇస్తున్నారు. ఈ ఉద్రిక్తతలను చల్లార్చడానికి నిరాకరిస్తున్నారు. నిన్న రాజస్థాన్‌లో రాళ్ల దాడి జరిగింది.

## ఎట్టకేలకు దిగివచ్చిన మెటా

మొదటిపేజీ తరువాయి..

విచారం వ్యక్తం చేసిన మెటా.. కొన్ని రకాల కంటెంట్‌ను బూస్ట్ చేయడానికి భారీగా డబ్బులు తీసుకున్నట్లు అంగీకరించింది. అంతే కాకుండా తమ ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లను కూడా అంగీకరించింది. ప్రధాని మోదీకి సంబంధించిన జులై 23 నాటి వీడియోను తొలగించడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మెటాను పార్లమెంటరీ కమిటీ బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం సహా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మూడు రోజుల అల్టిమేటం జారీ చేసింది. ఈ మేరకు దిగొచ్చిన మెటా.. మోదీకి క్షమాపణలు చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టు తాత్కాలికంగా తొలగించిన వ్యవహారం మెటాకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సమన్లు జారీ చేయడంతో మెటా గ్లోబల్ బృందం బుధవారం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైంది. దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మెటా గ్లోబల్ వ్యవహారాల అధికారి జోయెల్ కాప్లన్ నేతృత్వంలోని బృందం ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో సమావేశమైంది. అలాగే కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కూడా మెటా బృందం కలిసింది. జూలై 23న ప్రధాని నరేంద్ర మోదీ యువతను ఉద్దేశించి పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన వీడియోను ఫేస్‌బుక్ కొంతసేపు పరిమితం చేసింది. అనంతరం అది సాంకేతిక లోపం వల్ల జరిగిందని మెటా వివరణ ఇచ్చి పోస్టును పునరుద్ధరించింది. అయితే ఈ వివరణను కేంద్ర ప్రభుత్వం సరిపోదని స్పష్టం చేసింది. సమావేశంలో ప్రధాని పోస్టు వ్యవహారంతో పాటు ఇన్‌స్టాగ్రామ్‌లో పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్, ప్రకటనలు, కృత్రిమ మేధతో రూపొందించిన తప్పుడు సమాచార నియంత్రణ వంటి అంశాలపై కూడా కేంద్రం ప్రశ్నలు సంధించింది. ప్రముఖ వ్యక్తుల ధృవీకరించిన ఖాతాల్లోని పోస్టులను తొలగించే ముందు మరింత భద్రతా వ్యవస్థ ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. మెటా అల్గోరిథమ్ ఎలా పనిచేస్తోంది? పోస్టులు ఏ ప్రాతిపదికన తొలగించబడుతున్నాయి? భారత చట్టాలకు అనుగుణంగా వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? వంటి అంశాలపై కూడా ప్రభుత్వం వివరణ కోరింది. దేశ భద్రత, ప్రజా శాంతి వంటి అంశాలకు సంబంధించిన విషయాల్లో సోషల్ మీడియా వేదికలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉ ండగా, ప్రధాని మోదీ వీడియో తొలగింపును తీవ్రంగా పరిగణించిన పార్లమెంటరీ స్థాయి సంఘం మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. నిర్దేశిత గడువులో స్పందించకపోతే భారతదేశంలో మెటాకు లభిస్తున్న 'సేఫ్ హార్బర్' రక్షణను పునఃపరిశీలించే అవకాశం ఉందని హెచ్చరించింది. సోషల్ మీడియా సంస్థలు భారత చట్టాలను పూర్తిగా పాటించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మెటా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించినట్లు సమాచారం.

## తమిళనాట తొలి బడ్జెట్ ప్రవేశ పెట్టిన విజయ్ ప్రభుత్వం


మొదటిపేజీ తరువాయి..

విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకొచ్చిన తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి వ్యక్తమైంది. ఆర్థిక మంత్రి ఎన్. మేరీ విల్సన్ దీనిని సభ ముందుంచారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మహిళా సంక్షేమం, మౌలిక సదుపాయాలపై విజయ్ సర్కార్ ఈ పద్దులో ప్రధానంగా దృష్టిసారించింది. ఎన్నికల హామీల్లో భాగమైన 'అన్నన్ సీర్ తిట్టమ్'ను టీవీకే ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ప్రకటించింది. దానికింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీరను అందిస్తారు. ఈ పథకం కోసం రూ.812 కోట్లు కేటాయించారు. 2031 నాటికి ఐదు లక్షల మందికి కృత్రిమ మేధలో శిక్షణ ఇస్తామని ప్రకటించింది. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులకు ఈ శిక్షణ అందనుంది. వెట్రిథిరన్ ట్రైనింగ్ స్కీమ్ కింద దశలవారీగా లక్షమంది ఉద్యోగార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందనున్నారు. రూ.2వేల కోట్లతో విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్స్ అందించేందుకు వెట్రి ల్యాప్‌టాప్ స్కీమ్‌ను బ్జడెట్‌లో ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ కోసం ఈ ఏడాదికి రూ.300 కోట్లు కేటాయించారు. 'పుతియా పయనం-పుతియా వేగం' పథకం కింద 11వ తరగతి చదివే 5.3 లక్షల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందించనున్నారు. వాటితో పాటు హెల్మెట్లు, వాటిల్ బాటిళ్లు ఇవ్వనున్నారు. కుటుంబ పెద్దగా ఉన్న మహిళకు ప్రతినెలా రూ.2,500, ఏడాదికి ఉచితంగా 6 వంటగ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం, మహిళలకు అన్ని ప్రభుత్వ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం వంటి హామీలపై మాత్రం బడ్జెట్లో ప్రకటన రాలేదు.

## 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ
# అన్యాయం జరగదు

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్,



స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. 22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు. ÷-రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు.

22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఎ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు ? ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

## అణ్వాయుధాన్ని సాధించనివ్వం

మొదటిపేజీ తరువాయి..

తప్పదని హెచ్చరించారు. అంతేకాదు ఇరాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని సాధించనివ్వమని ఆయన పునరుద్ఘాటించారు. ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. “ఉదాహరణకు ఇరాన్ విషయమే తీసుకుంటే, ఆ దేశం ఇప్పటి వరకు అణ్వాయుధాలు తయారు చేయలేకపోయింది. ఇకపై కూడా ఆ దేశం ఎప్పటికీ అణ్వాయుధాలు సాధించలేదు. త్వరలో అది అధికారికం కానుంది. హర్మూజ్ జలసంధి చాలా త్వరగా తెరుచుకోనుంది. ఒక వేళ అలా జరగకపోతే వారు తీవ్రమైన దాడులను ఎదుర్కొంటారు. ఆ తర్వాతైనా హర్మూజ్ జలసంధి తెరుచుకుంటుంది” అని ట్రంప్ అన్నారు. గత నెలలో వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కుదిరిన 14 పాయింట్ల అవగాహన ఒప్పందం రద్దయింది. దీనితో హర్మూజ్ జలసంధిలో తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు యూఎస్, ఇరాన్, ఒమన్‌లు ఒక తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ప్రతిపాదిత తాత్కాలిక ఒప్పందం ద్వారా, అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ పునరుద్ధరించడంతోపాటు, టెహ్రాన్ అణు కార్యక్రమంపై చర్చలను తిరిగి ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతకుముందు తాము ఇరాన్‌పై భారీ సైనిక చర్యకు సిద్ధమయ్యామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే చర్చలు జరుపుదామంటూ టెహ్రాన్ నుంచి విజ్ఞప్తి రావడంతో దౌత్య మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. “మేము రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అంతటి అతిపెద్ద సైనిక దాడికి సిద్ధమయ్యాం. కానీ వారు మాకు ఫోన్ చేసి చాలా మర్యాదగా దయచేసి మనం మాట్లాడవచ్చా? చర్చలు జరుపుదామా? అని అడిగారు. వారికి ఆ యుద్ధం ఇష్టం లేదు. అందనుకే నేను కూడా సరే మాట్లాడుకుందాం. ఈ వ్యవహారాన్ని ఒక కొలిక్కి తెద్దామని చెప్పాను” అని ట్రంప్ వెల్లడించారు. గల్ఫ్ భాగస్వామ్య దేశాలతో సంప్రదింపులు జరిపిన తర్వాత, దౌత్య ప్రయత్నాలకు మరింత ఊతం ఇచ్చేందుకుగాను, ఇరాన్‌పై దాడిని తాత్కాలికంగా నిలిపివేసినట్లు ట్రంప్ చెప్పారు. కానీ ఒకవేళ ఒప్పందం కుదరకపోతే పెద్ద ఎత్తున దాడి చేస్తామని ఆయన హెచ్చరించారు. “ఇరాన్ కనుక మళ్లీ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గితే, అది చాలా తీవ్రమైన దెబ్బతింటుంది. ఈ విషయం ఇరాన్‌కు బాగా తెలుసు. ఇప్పటికే అర్థమైంది కూడా. నాకు వేరే ప్రత్యామ్నాయం లేదు. వారు అణ్వాయుధాలు కలిగి ఉ ండడానికి వీలులేదు. ఇది చాలా స్పష్టం” అని ట్రంప్ అన్నారు.
మరోవైపు.. హర్మూజ్‌లో మళ్లీ సాధారణ సముద్ర రాకపోకలు పునరుద్ధరించాలంటే ఒమాన్‌తో జరుగుతున్న చర్చలు మాత్రమే సరిపోవని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా ఇరాన్‌పై చేపడుతున్న చర్యలు పూర్తిగా నిలిచిపోవడంతో పాటు తమ షరతులు నెరవేరిన తర్వాతే ఈ కీలక జలమార్గంలో పరిస్థితులు మునుపటిలా మారుతాయని తెలిపింది. ఇరాన్ చర్చల బృందానికి సన్నిహిత వర్గాలు తెలిపినట్లు మీడియా సంస్థలు ఓ వార్త సంస్థ కథనాన్ని ప్రచురించింది. మరోవైపు హర్మూజ్ దక్షిణ మార్గం వాణిజ్య నౌకల రాకపోకలకు పూర్తిగా అందుబాటులో ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. అమెరికా ఒప్పందాన్ని ఉల్లంఘించడం వల్లే హర్మూజ్ జలసంధి మూసివేయాల్సిన పరిస్థితి వచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అమెరికా దాడులు నిలిపివేయడం సహా అవసరమైన అన్ని షరతులు అమలైతేనే నెల రోజుల క్రితం ఉన్న పరిస్థితులు తిరిగి వస్తాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి. హర్మూజ్ భవిష్యత్ నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఒమాన్‌తో మాత్రమే చర్చలు జరుగుతున్నాయని, అమెరికాతో ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరపడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది.

## గోదావరి వరదలకు చెక్ పెట్టేందుకు నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

మండల ప్రజలకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గోదావరి వరదల నుంచి మండలంలోని పలు గ్రామాలను రక్షించేందుకు కరకట్ట నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తొలి దశలో సుమారు 270 నుంచి 300 ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు. సంజీవరెడ్డిపాలెం నుంచి బూర్గంపహాడ్ మీదుగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం వరకు 17 మీటర్ల ఎత్తుతో, 12 కిలోమీటర్ల పొడవున కరకట్ట నిర్మించనున్నారు. భూమి అడుగు భాగంలో సుమారు 180 మీటర్ల వెడల్పుతో, పైభాగంలో ఐదు మీటర్ల వెడల్పుతో ఈ రక్షణ గోడను నిర్మించనున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. కరకట్ట నిర్మాణంతో పాటు మండలంలో వర్షపు నీరు గోదావరిలోకి వెళ్లేలా రెండు పంప్‌హౌస్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం సమీపంలోని పెదవాగు నుంచి ప్రారంభమయ్యే కరకట్ట, సంజీవరెడ్డిపాలెం సమీపంలోని దోమలవాగు వరకు నిర్మించనున్నారు. కరకట్ట నిర్మాణంతో సంజీవరెడ్డిపాలెం, బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాలతో పాటు మండల కేంద్రానికి గోదావరి, కిన్నెరసాని వరదల ముప్పు నుంచి రక్షణ లభించనుంది. ప్రతి ఏడాది వరదల కారణంగా పంటలు, ఇళ్లు ముంపునకు గురవడం, ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిపోవాల్సిన పరిస్థితికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. కరకట్ట నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం ఇప్పటికే భద్రాచలం సబ్‌కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. వారంలోపు భూసేకరణ సర్వే పనులు ప్రారంభిస్తామని నీటిపారుదల శాఖ ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.


రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ

(భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని చట్టబద్ధ సంస్థ)

యూనిట్ నెం. 702-B, 7వ అంతస్తు, కనెక్టస్ టవర్-II, DMRC బిల్డింగ్, అజ్మేరీ గేట్, న్యూఢిల్లీ - 110002.

ఈ-టెండర్ ద్వారా ప్రతిపాదన కోసం అభ్యర్థన

(RFP Notice No. RLDA/2026/RFP/CD/53 of 2026 dated 23.07.2026)

దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్ పరిధిలో గల ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ వద్ద సుమారు 5,000 చదరపు మీటర్ల రైల్వే భూమిని వాణిజ్యపరమైన అభివృద్ధి కోసం 60 ఏళ్ల కాలపరిమితితో లీజుకు ఇవ్వడం.

| సైట్ వివరాలు | బిల్టప్ ఏరియా | బిడ్ సెక్యూరిటీ | ఎన్‌పివి పరంగా రిజర్వ్ ధర | రెవెన్యూ షేర్ (%) |
|---|---|---|---|---|
| దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌కు చెందిన ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 5,000 చదరపు మీటర్ల రైల్వే భూమి 60 ఏళ్ల లీజు కాలానికి. | 12,848.00 sqm. | రూ. 35 లక్షలు | రూ. 10.50 కోట్లు | కనీసం 10% |

ఆఫ్‌లైన్ & ఆన్‌లైన్ ప్రీ-బిడ్ సమావేశం: 11.08.2026 ఉదయం 11:30 గంటలకు.

(ఆఫ్‌లైన్ & ఆన్‌లైన్ ప్రీ-బిడ్ సమావేశానికి సంబంధించిన వివరాలను Manager/Project/Expert/SC/RLDA నుండి పొందాలి.)

ఇ-బిడ్ సమర్పణకు చివరి తేదీ: 27.08.2026 మధ్యాహ్నం 15:00 గంటల వరకు ఆన్‌లైన్‌లో ఇ-బిడ్ సమర్పించవచ్చు.

మరిన్ని వివరాల కోసం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ https://rlda.indianrailways.gov.in లేదా e-పొక్యూర్‌మెంట్ పోర్టల్‌లోని https://www.tenderwizard.in/RLDA 'టెండర్/ఇ-టెండర్' విభాగాన్ని చూడాలి.

ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి సంప్రదించండి.

| సిపిఎం/సికింద్రాబాద్ | జెజిఎం/ప్రాజెక్ట్స్/ఎస్‌సి | మేనేజర్/ప్రాజెక్ట్/ఎక్స్‌పర్ట్/ఎస్‌సి/ఆర్‌ఎల్‌డిఎ | కన్సల్టెంట్: శ్రీ. జ్యోతి రంజన్, M/s Ernst & యంగ్ ఎల్ఎల్‌పి | ఇ-బిడ్ సందేహాల కోసం శ్రీ మయాంక్ సింగ్ (CEL) |
|---|---|---|---|---|
| M: 6305489280 | M: 9440467999 | M: 7337550024 | M: 9650075233 | M: 95996 53865 |
| rorldasc@gmail.com | ksraorlda@gmail.com | rorldasc@gmail.com | Jyotiranjan.Jena@in.ey.com | mayank.s@etenderwizard.com |

గమనిక: ఏదైనా సవరణ లేదా అనుబంధం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రచురించబడుతుంది.

JGM/Tender/Expert M: 9711305031

# ఆదివాసులపై అటవీ అధికారుల దౌర్జన్యాలు ఆపాలి

### నాయకపు గూడ బాధితులను పరామర్శించిన జాన్సన్ నాయక్



**జన్నారం, ఆగష్టు 5 (ప్రజాజ్యోతి) :** ఆదివాసులపై అటవీశాఖ అధికారుల దౌర్జన్యాలు వెంటనే ఆపాలని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారుల దాడిలో గాయపడ్డ నాయకపు గూడ వాసులను పరామర్శించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ టైగర్ జోన్ పేరిట అటవీ శాఖ అధికారుల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని,మొన్న ఉడుంపూర్ లో,నిన్న ఇంధనపెల్లి నాయకపు గూడ లో,ఇలా ఆదివాసీ గిరిజనులపై అటవీశాఖ అధికారులు అటవీ పరిరక్షణ పేరుతో కొనసాగిస్తున్న వేధింపులు, దౌర్జన్యాలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపి అర్హులకు పట్టాలు అందించామని గుర్తు చేశారు. 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం టైగర్ జోన్ పేరుతో విధించిన ఆంక్షలు మళ్లీ కొనసాగించడం దురదృష్టకరమన్నారు. ఆదివాసుల రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేబడతామని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, శ్రీనివాస్ గౌడ్,బాణావత్ రాములు నాయక్, ఫజల్ ఖాన్, భరత్ కుమార్, స్వదేష్ రావు, విక్రమ్ రావు,శ్రీనివాస్ రెడ్డి, మధుకర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ





**లక్షెట్టిపేట, ఆగష్టు 5 (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం మంచిర్యాల డీసీపీ ఎగ్గిడి భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండాలన్నారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా నేరాలు అదుపు చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో రాష్ డ్రైవింగ్, బైక్ రైడింగ్ లాంటివి జరిగితే వాళ్లని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వాలని, మార్పు రాకుంటే కేసులు నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కల్పించాలని, గంజాయి, ఓపెన్ డ్రింకింగ్, పేకాట లాంటివి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం రిసెప్షన్ తో పాటు సీ సీ టటీ ఎన్ ఎస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో డీసీపీ వెంట సీ ఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్ మరియు సిబ్బంది ఉన్నారు.

# పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలి

### – బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



**మంచిర్యాల, ఆగష్టు 5 (ప్రజాజ్యోతి) :** నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న యువత పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ముందుకు సాగితే తప్పకుండా విజయాన్ని అందుకోవచ్చని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. సేవా భారతి, ఏకలవ్య ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని గోదావరి రోడ్డులోని ఏకలవ్య ఆశ్రమంలో ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శిక్షణకు ఎంపిక కోసం వచ్చిన అభ్యర్థులతో రఘునాథ్ వెరబెల్లి సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సేవా భారతి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించే వరకు లక్ష్యసాధనలో రాజీ పడకూడదని సూచించారు. పోలీస్ ఉద్యోగాలకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యం, సమయపాలన, క్రమబద్ధమైన చదువు కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజూ నిర్దేశిత ప్రణాళిక ప్రకారం శిక్షణ పొందుతూ, రాత పరీక్షలు, ఫిజికల్ టెస్టులు, ఇతర ఎంపిక ప్రక్రియలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని అభ్యర్థులకు సూచించారు. ఉత్తమ అనుభవం కలిగిన శిక్షకుల ద్వారా శారీరక శిక్షణతో పాటు రాత పరీక్షలకు అవసరమైన అన్ని అంశాల్లో నాణ్యమైన కోచింగ్ అందిస్తామని చెప్పారు. శిక్షణలో ప్రతి అభ్యర్థి క్రమశిక్షణ పాటిస్తూ శ్రమిస్తే తప్పకుండా ఉద్యోగం సాధించే స్థాయికి చేరుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే యువతను తీర్చిదిద్దడం సేవా భారతి లక్ష్యమని, ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా సమాజ సేవ చేసే అవకాశం యువతకు లభిస్తుందని రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొంటున్న ప్రతి అభ్యర్థి విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పూర్తి అంకితభావంతో శ్రమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఆశ్రమం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఆనంద్ రావు, శ్రీనివాస్, అంజి, సేవా భారతి సభ్యులు పాల్గొన్నారు.





# సైబర్ జాగృతి దివస్ పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ

- ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు
- తెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, నకిలీ వెబ్‌సైట్లను ఓపెన్ చేయవద్దు
- ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాల కోసం సిద్ధం కావాలి – జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 5, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహిస్తున్న "సైబర్ జాగృతి దివస్" కార్యక్రమంలో భాగంగా, ఈరోజు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల "సైబర్ జాగృతి దివస్" పోస్టర్లను విడుదల చేశారు.

ఈ సందర్భంగా జిల్లా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతు ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అత్యాధునిక పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని, తెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, నకిలీ వెబ్‌సైట్లను ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు. అలాగే పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాల కోసం సిద్ధం కావాలని, సమయాన్ని వృథా చేయకుండా వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. చెడు అలవాట్లు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, జూదం వంటి వాటికి దూరంగా ఉండి జీవితాన్ని ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు. ఇటీవల విడుదలైన ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్ల నేపథ్యంలో స్థానికంగా ఆసక్తి కలిగిన యువతకు రన్నింగ్, శారీరక దారుఢ్య పరీక్షలు, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశాలు జారీ చేశారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు రవీందర్ నాయక్, దీపక్,సాయి కుమార్, ఎస్ఐ లు,పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం

### – ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టింది
### – జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 5, (ప్రజాజ్యోతి) :** రీ సర్వే నిర్వహణ ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం సోన్ మండలం న్యూ పోచంపాడ్ గ్రామానికి చెందిన వ్యవసాయ భూముల్లో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టింది అన్నారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని తెలిపారు. రీ సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా రైతులు అందుబాటులో ఉండాలని చెప్పారు. రీ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సంబంధిత అధికారుల బృందం తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామానికి సంబంధించి భూముల వివరాలు, చేపట్టిన సర్వే వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన రైతు భూమి రీ సర్వే ప్రక్రియను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. ఎకరం భూమి సర్వే చేయడానికి సుమారు ఎంత సమయం అవసరం అవుతుంది అనే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను మొత్తం పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్ నరసింహమూర్తి, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో రామ కృష్ణ, సర్పంచ్ సాగర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ
- సిటీ స్కాన్, ఎక్స్‌రే సమస్యలపై అసహనం
- రూ.25 కోట్ల క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభం
- ఆసుపత్రిలో రికార్డుల పరిశీలన








**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 5, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరును సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, ఇతర సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ సిటీ స్కాన్ యంత్రం పనిచేయకపోవడం, ఎక్స్‌రే ఫిలింల కొరత ఉండడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సిటీ స్కాన్ మరమ్మతులు చేపట్టడంతో పాటు ఎక్స్‌రే ఫిలింల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 25 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనం పూర్తయిందని, ప్రారంభోత్సవం అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. దీంతో జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు రోగులతో ఆప్యాయంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

- అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలి
- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- వివిధ శాఖల జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం





**మంచిర్యాల, ఆగష్టు 5 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి కోటపల్లి, చెన్నూర్, భీమారం, జైపూర్ మండలాల తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశంను భుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో వివిధ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ 2.0 పథకం కింద చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలతో పాటు సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు .ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించడం జరుగుతోందని, అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర అభివృద్ధి నిధులతో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు, నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గుత్తేదారులకు అప్పగించిన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేయించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. వచ్చే సంవత్సరం నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర ప్రజా సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పొన్కల్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మామడ ఆగష్టు 06 (ప్రజా జ్యోతి) :** తల్లి పాలు బిడ్డకు అమృతం తో సమానమని, శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఇవి ఎంతగానో తోడ్పడతాయని స్థానిక అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగం గా మంగళవారం పొన్కల్ లో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లి పాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ... బిడ్డ జన్మించిన గంటలోనే ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమ ని, దీనివల్ల బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. మొదటి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఎలాంటి ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉపయోగపడుతుం దని వివరించారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి ఆఫీసర్ సంతోషిని మరియు ఏఎన్ఎం స్వరూప రాణి, గంగమణితో పాటు స్థానిక అంగన్వాడీ టీచర్లు రమా రాధా, సలోమి, రేఖ, పాటు ఆశా వర్కర్లు లక్ష్మి, సుమలత, పద్మ పాల్గొన్నారు.

# దేవుల్ నాయక్ తాండ పరిధిలో ఘనంగా 'హరిత వనం'





**సోనాల, ఆగష్టు 05 (ప్రజాజ్యోతి) :** పర్యావరణ పరిరక్షణ, గ్రామాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో దేవుల్ నాయక్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో 'హరిత వనం' కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్ర మం బుధవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యా లయం ఆవరణ, పాఠశాల ప్రాంగణం మరియు గ్రామం లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఎంపీడీవో రత్నాకర్ రావు, సర్పంచ్ బాబూలాల్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తుల భాగస్వామ్యంతో 1200 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు మాట్లాడుతూ రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. "కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి పెద్దవి చేసే బాధ్యతను కూడా పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు, ఉపాధి హామీ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు మరియు గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.





# లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

**లక్షెట్టిపేట, ఆగష్టు 5 (ప్రజాజ్యోతి) :** పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం మంచిర్యాల డీసీపీ ఎగ్గిడి భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు సీఐ, ఎస్ ఐ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండాలన్నారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా నేరాలు అదుపు చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో రాష్ డ్రైవింగ్, బైక్ రైడింగ్ లాంటివి జరిగితే వాళ్లని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వాలని, మార్పు రాకుంటే కేసులు నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కల్పించాలని, గంజాయి, ఓపెన్ డ్రింకింగ్, పేకాట లాంటివి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం రిసెప్షన్ తో పాటు సీ సీ టటీ ఎన్ ఎస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో డీసీపీ వెంట సీ ఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్ మరియు సిబ్బంది ఉన్నారు.




# జర్నలిస్టుల కల సాకారం..!

- సురవరం ప్రతాపరెడ్డి పేరుతో ప్రెస్ క్లబ్ నిర్మాణం
- ఎస్‌డీఎఫ్ నుంచి రూ.20 లక్షల నిధుల మంజూరు
- నిధుల మంజూరుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ

వనపర్తి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):
వనపర్తి జిల్లా జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష నెరవేరనుంది. జిల్లా కేంద్రంలో సురవరం ప్రతాపరెడ్డి పేరుతో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) నుంచి రూ.20 లక్షలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార–ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి





పర్యటన సందర్భంగా స్థానిక జర్నలిస్టులు, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు శాశ్వత వేదికగా నిలిచేలా సురవరం ప్రతాపరెడ్డి పేరుతో ప్రెస్ క్లబ్ నిర్మించాలని కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిపై మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి, ఎమ్మెల్యే ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు Proceedings No: DySO1/05/SDF (DIM)/WNP AC/2023-24 ప్రకారం ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత జర్నలిస్టుల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, వృత్తి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఇది కేంద్రంగా మారనుంది. ప్రజలు–మీడియా మధ్య సమర్థవంతమైన సమాచార వేదికగా కూడా ఉపయోగపడనుంది. జర్నలిస్టుల కోరికను వెంటనే నెరవేర్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, మీడియా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# పరిమితుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

- నాణ్యతతో పాటు వేగానికీ ప్రాధాన్యం ఇవ్వాలి
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ వి.పి. గౌతమ్
- రాజపేటలో నిర్మాణ పనుల పరిశీలన

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో పాటు వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలం రాజపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. గ్రామంలో మంజూరైన 34 ఇందిరమ్మ ఇళ్లకు పనులు ప్రారంభమై వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గృహ నిర్మాణ శాఖ అధికారులు ఎండీకి వివరించారు. లబ్ధిదారులకు బిల్లులు ఆలస్యం కాకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను





ఆదేశించారు. లబ్ధిదారులు అనవసరంగా ఎత్తైన బేస్‌మెంట్‌లు, పరిమితికి మించిన స్లాబ్‌ల నిర్మాణం చేపట్టవద్దని, అలాంటి మార్పులతో నిర్మాణ వ్యయం భారీగా పెరుగుతుందని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా, పరిమితులకు అనుగుణంగానే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనంతరం గంధం నాగమ్మతో పాటు పలువురు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి నిర్మాణ పురోగతి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ వ్యయం తదితర అంశాలపై ఆరా తీశారు. మార్కెట్‌లో సిమెంట్, ఇనుప సామగ్రి ధరల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్‌ను రాయితీ ధరలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల అభిప్రాయాలను కూడా నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ విటోభా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువుకు ఊతమిచ్చే ఉచిత నోటు పుస్తకాలు

మల్దకల్,ఆగస్టు 5(ప్రజా జ్యోతి ప్రతినిధి):
మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు తొలిసారిగా ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ,ఇంటర్మీడియట్ విద్యా చరిత్రలోనే తొలిసారిగా ఈ




విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికే ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు అందిస్తున్నప్పటికీ,నోట్స్ రాసుకోవడానికి నోటు పుస్తకాలు కొనుగోలు చేయడం కొంతమంది విద్యార్థులకు భారంగా మారుతుందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి ఉచిత నోటు పుస్తకాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విద్యార్థుల చదువుకు ఎంతో దోహదపడుతుందని,వారి విద్యాభ్యాసాన్ని మరింత ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం,ఇంటర్మీడియట్ విద్యా బోర్డుకు కళాశాల తరఫున ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యలక్ష్మి ,రామాంజనేయులు గౌడ్,రాఘవేంద్ర,మాధురి,శ్రీకాంత్, సుధాకర్,రంగస్వామి,ఇఫ్తికర్ అహ్మద్‌తో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థినులకు నాణ్యమైన విద్యమెరుగైన వసతి కల్పించాలని అధికారులకు ఆదేశాలు

గద్వాల ఆగస్టు 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.నర్సింగ్‌రావు





సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఎర్రవల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న విద్యాబోధన, వసతి,భోజన సౌకర్యాలు,తాగునీటి సరఫరా,పారిశుద్ధ్యం,తరగతి గదులు,హాస్టల్ గదులు,వంటశాల,భోజనశాల తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు,భోజన నాణ్యత,బోధన విధానం,ఆరోగ్య పరిరక్షణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన,సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం,పోషకాహారం,పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని స్పష్టం చేశారు.ఆహార పదార్థాల నాణ్యతను ప్రతిరోజూ పరిశీలిస్తూ,సమయానికి పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు.తాగునీరు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే విద్యార్థినుల హాజరు,విద్యా ప్రమాణాలు,క్రమశిక్షణ,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణ,మరుగుదొడ్లు,హాస్టల్ గదులు,వంటశాలలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి,విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని దిశానిర్దేశం చేశారు.అనంతరం పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు,హాజరు నమోదులు,భోజన మెనూ,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ లో వీధి కుక్కల పట్టివేత ప్రారంభం

- -గల్లి గల్లి వీధి కుక్కల కోసం ప్రత్యేక బృందం గాలింపు
- -పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మానస

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):
మక్తల్ మున్సిపాలిటీలో వీధి కుక్కల పట్టివేత ప్రారంభమైంది. గత కొంతకాలంగా నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే వీధి కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ వాటిని తరలించాలని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు మున్సిపల్ అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్నా కూడా వీధి కుక్కలను తరలించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూనే వస్తున్నారన్న విమర్శలు ఎన్నో ఉన్నాయి. గత నెల 29న ఒకేసారి పదిమందికి పైగా కుక్కల దాడికి గురికావడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. దీంతో మున్సిపల్ చైర్పర్సన్ మానస హన్మంతు స్పందించి సూర్యాపేట నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించింది. బుధవారం ఉదయం నుంచి వీధి కుక్కల పట్టివేత మొదలుపెట్టారు. మక్తల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస పాలకవర్గ సభ్యులు





దగ్గరుండి పర్యవేక్షించారు. వీధి కుక్కల పట్టివేత కార్యక్రమం కొనసాగుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ రాజయ్య అందుబాటులో లేకపోవడంపై సోషల్ మీడియాతో పాటు ప్రజల్లో చర్చ జరిగింది. మక్తల్ పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీల్లో దాదాపు 200కు పైగా వీధి కుక్కలు సంచరిస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడటంతో కుక్కల పట్టివేత చేపట్టినా, మళ్లీ వాటి సంఖ్య పెరగడంతో సమస్య తిరిగి మొదలైందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రత్యేక బృందం ప్రతిరోజూ వీధి కుక్కలను పట్టుకుని తరలిస్తోందని, పట్టణంలో సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీధి కుక్కల సమస్యను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి. అమరేందర్ రెడ్డి,వాకిటి హన్మంతు,నీలా గౌడ్,మున్సిపల్ సిబ్బంది మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

# విషవాయువు లీకేజ్ తో ముగ్గురు కార్మికులు మృతి

- -బాధ్యత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- -మక్తల్ నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):
తెలంగాణ కర్ణాటక సరిహద్దులోని కడెచూరు–బాడియాల్ కెమికల్ ఫ్యాక్టరీలో రసాయనాల లీకేజీతో విషవాయువులు వెలువడి తెలంగాణ రాష్ట్ర నారాయణపేట జిల్లా కృష్ణ మండలం అలంపల్లి గ్రామానికి చెందిన కట్ల గణేష్ తో పాటు ఆంధ్రప్రదేశ్ అనంతపురం కు చెందిన మరో ఇద్దరు వ్యక్తులు విషవాయువుని పీల్చుకొని మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అక్కడికి చేరుకొని ఫ్యాక్టరీలో విషవాయువు లీకేజీ పై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ








మండల సరిహద్దులోని కడెచూరు–బాడియాల్ 'సిఐఎల్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్' కెమికల్ కంపెనీలో హఠాత్తుగా విషవాయువు లీక్ కావడంతో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా,మరో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ విషవాయువు లీకేజీ కారణంగా మృతి చెందినటువంటి ముగ్గురు బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల నష్టం ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతోపాటు విషవాయువు లీకేజీ తో అస్వస్థకు గురైన వారికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఏదైనా కెమికల్ ఫ్యాక్టరీని కొనసాగిస్తున్నప్పుడు ఫ్యాక్టరీ నిర్వాహకులు పనిచేస్తున్నటువంటి కార్మికులతో పాటు పర్యావరణాన్ని కాపాడుతూనే పారిశ్రామికరణ అభివృద్ధి జరగాలే కానీ ఇలా వాయు కాలుష్యం ఉండవద్దని, ఫ్యాక్టరీలను నిర్వహించే యాజమాన్యం సరైన కంపెనీ ప్రమాణాలు పాటిస్తూ జాగ్రత్తలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలంపల్లి సర్పంచ్ శంక్రమ్మ తాయప్ప, మక్తల్ నియోజకవర్గం జనసైనికులు రామన్ గౌడ్,శివ,కృష్ణ గౌడ,రమేష్,గాడపేప్, అనజనేయులు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి

మహబూబ్‌నగర్, ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి బ్యూరో):
ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో రానున్న రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటల సాగును రైతులు చేపట్టేలా విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఎల్‌నినో ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్, కార్యదర్శి వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన, మిషన్ భగీరథ, ప్రణాళిక శాఖల అధికారులతో ఎల్‌నినో పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళిక, వర్షపాతం, పంటల సాగు, నీటి లభ్యతపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

### 81 వేల ఎకరాలకు పైగా సాగు విస్తీర్ణం తగ్గే అంచనా:

జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ఖరీఫ్‌లో సాగు పరిస్థితులను వివరించారు. గత ఏడాది 3,91,320 ఎకరాల్లో సాగు జరగగా, ఈ ఏడాది అది 3,09,643 ఎకరాలకు పరిమితమయ్యే అవకాశముందని, అంటే 81,685 ఎకరాల మేర సాగు తగ్గవచ్చని తెలిపారు. గత ఏడాది 2,32,169 ఎకరాల్లో సాగైన వరి ఈసారి సుమారు 1,65,000 ఎకరాలకు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఈ తగ్గుదల నేపథ్యంలో శాస్త్రవేత్తల సూచనల మేరకు కంటింజెన్సీ ప్రణాళిక రూపొందించి రైతులను తక్కువ నీటి అవసరమున్న పంటల వైపు మళ్లిస్తున్నామని తెలిపారు.

### వరి, పత్తిపై ఎల్‌నినో ప్రభావం ఎక్కువ

పంటల వారీగా పరిశీలిస్తే వరి, పత్తి సాగు గణనీయంగా తగ్గే అవకాశం ఉండగా, కంది సాగు పెరిగే అవకాశముందని, మొక్కజొన్న సాగు కూడా తగ్గుతుందని అధికారులు వివరించారు. ఎల్‌నినో ప్రభావం ప్రధానంగా వరి, పత్తి పంటలపైనే కనిపిస్తోందని తెలిపారు.

### సాధారణ వర్షపాతమే... కానీ నీటి వినియోగంలో జాగ్రత్త అవసరం

ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే 11.4 శాతం తక్కువ నమోదైనా, ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు కోలుకున్నాయని




అధికారులు తెలిపారు. అయితే చెరువుల ఆయకట్టు, బోర్ల ఆధారిత తక్కువ ఎత్తులోని భూముల్లో రైతులు ఇప్పటికీ వరి సాగుకే మొగ్గు చూపుతున్నారని వివరించారు.

### దీర్ఘకాలిక వ్యూహంతో పంటల మార్పు అవసరం

దీనిపై స్పందించిన ప్రత్యేక అధికారి వి.పి. గౌతమ్, మెట్టు భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ఎల్‌నినో ఒక ఏడాది సమస్య కాదని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రైతులను కంది, రాగులు, ఆముదం, ఉలవలు, కూరగాయలు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటల వైపు మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు పంటలు మార్చాలంటే కేవలం సూచనలు సరిపోవని, విత్తనాల లభ్యత, సబ్సిడీలు, మార్కెటింగ్, కొనుగోలు, ధరల భరోసాపై కూడా స్పష్టమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### ఉద్యాన పంటలకు ప్రాధాన్యం:

కూరగాయల సాగు విస్తరణకు మల్చింగ్, డ్రిప్ ఇరిగేషన్, ఉద్యాన పథకాల కింద సబ్సిడీలను విస్తృతంగా అందించాలని గౌతమ్ సూచించారు. టమాట, పచ్చిమిర్చి, క్యాప్సికం, కందులు వంటి పంటల విత్తనాలతో పాటు మల్చింగ్ షీట్లు, పోల్స్, బ్రాకెట్లు వంటి సామగ్రిని రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు ఉద్యాన శాఖ అధికారులు వివరించారు. వ్యవసాయ భూములను ఉద్యాన పంటల వైపు మళ్లించే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని, డ్రిప్ ఇరిగేషన్, ఆయిల్ పామ్, పండ్ల తోటల విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద గరిష్ట సబ్సిడీలు అందిస్తున్నామని తెలిపారు.

### ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి:

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నప్పటికీ భూగర్భ జలాల కొరత ప్రధాన సవాల్‌గా



ఉందని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన గౌతమ్, పంటల వైవిధ్యీకరణ బాధ్యతను వ్యవసాయ శాఖ కూడా సమానంగా తీసుకోవాలని, ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో లక్ష్యాలు నిర్దేశించుకుని రైతులను ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించాలని ఆదేశించారు.

### తాగునీటికే తొలి ప్రాధాన్యం:

అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ప్రస్తుతం కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో 0.6 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. పూర్తి సామర్థ్యం 2.27 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ఉన్న నిల్వలు తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోతాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో సాగునీటి విడుదల సాధ్యం కాదని, తాగునీటికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని గౌతమ్ స్పష్టం చేశారు. ఇటీవల వర్షాలు కురుస్తున్నాయనే కారణంతో రైతులు సాగునీరు వస్తుందనే ఆశతో అధిక విస్తీర్ణంలో పంటలు వేయరాదని సూచించారు.

### రైతు వేదికల ద్వారా విస్తృత అవగాహన:

ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఆయకట్టు గ్రామాల్లో రైతు వేదికల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత నీటి లభ్యత, సాగునీటి పరిమితులపై రైతులకు స్పష్టంగా వివరించాలని, వాటర్ యూజర్స్ అసోసియేషన్లు, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి ఈ సీజన్‌లో సాగునీటిపై ఆధారపడకుండా తీర్మానాలు చేయించాలని సూచించారు. గతంలో అనుమతి లేకుండా రిజర్వాయర్ షట్టర్లు తెరిచి నీటిని విడుదల చేసిన ఘటనలను ప్రస్తావిస్తూ, అలాంటి చర్యల వల్ల తాగునీరు వృథా అవుతుందని పేర్కొన్నారు. అవసరమైతే షట్టర్ల వద్ద భద్రత, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా తాగునీటి అవసరాలను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఇప్పుడే తెలియజేస్తే భవిష్యత్తులో అనవసర సమస్యలు, ఆందోళనలు నివారించవచ్చని వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డీఆర్వో ఎ. నిర్మల, ఆర్డీవో నవీన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- అంగన్‌వాడీ కేంద్రంలో పరిశుభ్రత, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి) :** పాఠశాలలో విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్‌వాడీ కేంద్రంలో పరిశుభ్రత, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం, జిల్లాలోని దేవరుప్పుల మండలం, నీర్మాల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను, అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని 2వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి పేర్లు, ఏ తరగతి చదువుతున్నారు, రోజూ పాఠశాలకు వస్తున్నారా, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థమవుతున్నాయా, తెలుగు, ఇంగ్లీష్ చదవగలుగుతున్నారా, గణితంలో కూడికలు, తీసివేతలు చేయగలుగుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందించే విధంగా బోధన ఉండాలన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార పంపిణీ, హాజరు, తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో పరిశుభ్రతను పాటిస్తూ ప్రతి చిన్నారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పారిశుధ్య కార్మికులకు తొలి నెల జీతాల చెక్కుల పంపిణీ



**వర్ధన్నపేట, ఆగస్టు 5, ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక ప్రాతిపదికన కొత్తగా నియమితులైన ఎనిమిది మంది పారిశుధ్య సిబ్బందికి తొలి నెల జీతాల చెక్కులను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమం




వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కొత్తగా విధుల్లో చేరిన పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రజా రోగ్య పరిరక్షణలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు వారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియా డారు. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బంది సేవలు అమూ ల్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, మలోతు దేవేందర్, తిరుపెల్లి వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్, సీనియర్ నాయ కులు కీమా నాయక్, బక్కతట్ల రాజ్ యాదవ్, నేతవత్ రాజేందర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల ఎదుగుదలకు తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యం



**ఆత్మకూరు, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి) :** శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి, ఎదుగుదలకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమని పరకాల డివిజన్ సిడిపిఓ , పెద్దాపూర్ సర్పంచ్ ఎలుకటి రవి అన్నారు. ప్రతి తల్లి తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, శిశువులకు సమయానుకూలంగా తల్లిపాలు అందించాలని సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం పెద్దాపూర్ లో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో సిడిపిఓ సింధురాణి, సర్పంచ్ ఎలకటి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు వారి చేతుల మీదుగా అన్నప్రాసనం చేయించి ఆశీర్వదించారు. అనంతరం సిడిపిఓ సింధురాణి, సర్పంచ్ ఎలకటి రవి మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంపొందించే అమూల్యమైన ఆహారమని పేర్కొన్నారు. శిశువు జన్మించినప్పటి నుంచి మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని, ఆ తరువాత ఏడో నెల నుంచి వైద్యుల సూచనల మేరకు అనుబంధ పోషకాహారం ప్రారంభించి, రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలను కొనసాగించాలని తెలిపారు. పిల్లల తల్లులు తమ ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నసీమా, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి






హసన్‌పర్తి సీఐ మహేందర్

**హసన్‌పర్తి, ఆగస్టు 5(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి పోలీసు పరిధిలోని ఎస్సార్ విశ్వవిద్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన "సురక్షా కా తిరంగా--మోసాలకు పూర్తి విరామం" ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం జరిగింది. సమాజంలో పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండేలా పోలీసులు అవగాహన కల్పించారు. హసన్‌పర్తి సీఐ మహేందర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే రక్షణ అని పేర్కొన్నారు. మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వెంటనే ఫిర్యాదు చేస్తే పోయిన నగదును తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే కేంద్ర హోం శాఖ సైబర్ నేరాల ఫిర్యాదు వేదిక ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చన్నారు. గుర్తు తెలియని లింకులను తెరవొద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, రహస్య సంఖ్యలు, ధ్రువీకరణ సంఖ్యలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, ఇంటి నుంచే ఉపాధి పేరుతో వచ్చే మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రజాసంబంధాల అధికారి వి. మహేష్, విద్యార్థి సంక్షేమ విభాగం అధిపతి డాక్టర్ ఎ.వి.వి. సుధాకర్, ఉప రిజిస్ట్రార్ బి. శరత్ కుమార్, సైబర్ భద్రత సమన్వయకర్త ఎం. సంపత్ కుమార్, క్రమశిక్షణ విభాగం అధిపతి లెఫ్టినెంట్ ఎ. రాజేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం పోలీసులు, విశ్వవిద్యాలయ ప్రతినిధులు కలిసి సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.

# ప్రత్యామ్నాయ పంటలతో రైతులు అధిక ఆదాయం పొందాలి

నీర్మాల గ్రామంలో రైతు వ్యవసాయ క్షేత్రం సందర్శించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి) :** ఎల్-నినో వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు వెళ్లకుండా, తక్కువ నీటితో అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైతులకు సూచించారు. బుధవారం, జిల్లాలోని దేవరుప్పుల మండలం, నీర్మాల గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు నరేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. రైతు సాగు చేస్తున్న మల్బరీ పంట, పట్టు పురుగుల పెంపకం, ఆయిల్ పామ్, మునగ పంటలను పరిశీలించి, సాగు విధానాలు, నీటి వినియోగం, మార్కెట్ అవకాశాల గురించి రైతుతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు నరేందర్ రెడ్డిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మల్బరీ మొక్కలను ఎంత దూరంలో నాటారు అని అడుగగా, మొక్కకు మొక్కకు ఐదు అడుగుల దూరంలో నాటామని రైతు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేశారా అని ప్రశ్నించగా, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి సబ్సిడీ కూడా పొందామని రైతు, కలెక్టర్ కు వివరించారు. ఆయిల్ పామ్, మల్బరీ, మునగ పంటలలో ఉన్న వివిధ రకాల వెరైటీల గురించి రైతు, కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే పంటల కంటే తక్కువ నీటితో మంచి ఆదాయం వచ్చే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా నువ్వులు, కందులు, పెసర్లు, మినుములు, కుసుమ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుంటే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా రైతులకు ఆదాయం కూడా పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం సూచిస్తున్న పంటల వైవిధ్యీకరణను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సూక్ష్మ నీటిపారుదల విధానాలు, పంటల వైవిధ్యీకరణను అనుసరించడం ద్వారా రైతులు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో డీఏఓ అంబికా సోని, ఎంఏఓ మనోహిత్, ఏఈఓ సాయి కిరణ్, గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఇతర సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింట త్రివర్ణ పథకం ఎగరాలి

- హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేద్దాం
- మోదీ పిలుపును ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" అభియాన్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి రావు పద్మ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశభక్తిని ప్రతి ఇంటికీ చేరవేసే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించాలని సూచించారు.

రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి ఇంటికీ వెళ్లి మువ్వన్నెల జెండా ప్రాధాన్యతను వివరించాలని, ప్రతి కుటుంబం తమ నివాసంపై జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

"హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వర్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు పులి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి





దేవనూరి మేఘనాథ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందగట్ల సత్యనారాయణ, "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమ కో-కన్వీనర్లు అరణ్యారెడ్డి, కవిత, జిల్లా పదాధికారులు, డివిజన్, మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టే అలర్ట్ - స్టే అవేర్ - స్టే సైబర్ సేఫ్ విద్యార్థులకు ఎస్పీ పిలుపు

- ములుగులో సైబర్ భద్రతపై 500 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా"కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలకు చెందిన సుమారు 600 మంది విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ హాజరై మాట్లాడుతూ..నేటి డిజిటల్ యుగంలో



ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కేవైసి మోసాలు,డీప్ పేస్ ఫేక్ మోసాలు,డిజిటల్ అరెస్ట్ మోసాలు,సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ మోసాలు,పెట్టుబడి(ఇన్వెస్ట్‌మెంట్) మోసాలు,ఫేక్ లింక్స్ మోసాలు వంటి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే తెలియని వ్యక్తులతో వ్యక్తిగత,బ్యాంక్ ఓటిపి, పిన్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లో పంచుకోవద్దని అన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ముందుగా ధృవీకరించు కోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ ప్రొఫైల్స్,డీప్ ఫేక్ వీడియోలు,అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని వివరించారు.

ఇన్స్టాగ్రామ్,ఫేస్ బుక్ వంటి మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మోసపోవద్దని తెలిపారు. ఎవరైనా పోలీసుల పేరుతో ఫోన్ చేసి డబ్బులు లేదా వ్యక్తిగత వివరాలు అడిగితే నమ్మవద్దని,పోలీసులు ఫోన్ ద్వారా డబ్బులు అడగరని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని లేదా ఙఙఙ. ఎఎవతీఎతీఱవవ.స్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సందర్భంగా విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబసభ్యులు, స్నేహితులకు సైతం ఈ సమాచారాన్ని చేరవేయా లని ఎస్పీ పిలుపునిచ్చారు. ఎస్పీ ప్రజలను ఉద్దేశిస్తూ "అప్రమత్తంగా ఉండండి -- అవగాహన పెంచుకోండి -- సైబర్ నేరాల నుండి సురక్షితంగా ఉండండని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ నలువాల రవీందర్, పస్రా సీఐ దయాకర్, ములుగు సీఐ దారం సురేష్, సీసీఎస్ సీఐ బండారి కుమార్,ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్,వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు,పస్రా ఎస్సై తాజుద్దీన్,ములుగు ఎస్సై వెంకటేష్,అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డాన్సర్స్ యూనియన్ ఆధ్వర్యంలో "బోనాల జాతర - సీజన్ 2

**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, ఆగస్టు 5 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా డాన్సర్స్ యూనియన్ ఆధ్వర్యంలో "బోనాల జాతర - సీజన్ 2" కార్యక్రమాన్ని 9వ తేదీ (ఆదివారం) భూపాలపల్లిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ వేదికగా ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




తెలంగాణ ఆత్మను, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ కార్యక్రమాన్ని "మన తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా... బోనాల జాతర - మన గౌరవం, మన సంప్రదాయం" అనే ప్రధాన నినాదంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే బోనాల నృత్య ప్రదర్శనలు, జానపద కళారూపాలు, సాంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. జిల్లాలోని కళాకారులు, డాన్సర్లు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువతతో పాటు తెలంగాణ సంస్కృతిని అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డాన్సర్స్ యూనియన్ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## కట్ర్యాలలో మృతుడు నునుక వెంకటయ్యకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి



**వర్ధన్నపేట, ఆగస్టు 5, ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామానికి చెందిన నునుక వెంకటయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు బుధవారం వారి నివాసానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నునుక వెంకటయ్య మృతి బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. కష్టకాలంలో మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, ఐనవోలు దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల బ్లాక్ మాజీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు అరుణ, మండల మహిళ బ్లాక్ అధ్యక్షురాలు సునీత, మండల యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ రవీందర్, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దామెర ప్రశాంత్, నియోజకవర్గ, మండల, గ్రామ ముఖ్య నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోగా కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

- 21 మందికి మించొద్దు..
- మహిళలకు 30 శాతం ప్రాతినిధ్యం తప్పనిసరి
- డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి) :** టీపీసీసీ ఆదేశాల మేరకు బూత్, గ్రామ, మండల స్థాయి కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మండల అధ్యక్షులు, ఇంచార్జ్ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి క్షేత్ర స్థాయి కార్యకర్తలే బలమని, పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బూత్, గ్రామ, మండల కమిటీల ఏర్పాటు అత్యంత కీలకమని అన్నారు. అధిష్ఠానం నిర్దేశించిన గడువులోగా, అంటే ఆగస్టు 15 నాటికి కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండల కమిటీలో సభ్యుల సంఖ్య 21 మందికి మించకూడదని, డీసీసీ అధ్యక్షుడి కోటా కింద కనీసం ఐదుగురిని నామినేట్ చేసే అవకాశం ఉండటంతో మండల అధ్యక్షులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి కమిటీలో కనీసం 30 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని, మహిళలు లేని కమిటీలను అధిష్ఠానం ఆమోదించదని స్పష్టం చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ సామాజిక న్యాయం పాటించాలని కోరారు. కమిటీల ఏర్పాటు పూర్తయిన అనంతరం ఆగస్టు 15 నుంచి 31 మధ్య తొలి మండల కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. నియామకాల ప్రక్రియలో ఎమ్మె ల్యేల సూచనలు తీసుకుంటూ, వివాదాలకు తావులేకుండా అర్హత, సేవాభావం కలిగిన నాయకులకు అవకాశం కల్పించాలని చెప్పారు. ఏఐసీసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా రూపొందిన కమిటీలకు ఆమోదం ఇవ్వబోనని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పల్లె శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి, వర్ధన్నపేట ఇంచార్జి కూచన రవళి, హుస్నాబాద్, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, పరకాల, హుజూరాబాద్, భూపాలపల్లి నియోజకవర్గాల మండల అధ్యక్షులు, డీసీసీ ఇంచార్జ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సామేలును సన్మానించిన గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్

తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే సామెల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ లను బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ వీరబోయిన గంగరాజు యాదవ్ శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రానికి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామన్నారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్, సంవిధాన్ మండలం కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, మరికంటి అశోక్ తదితరులున్నారు.

## గుడిపల్లి మండల కేంద్రంలో నూతన భవనంలోకి ఎమ్మార్వో కార్యాలయం మార్పు

దేవరకొండ, గుడిపల్లి, ఆగస్టు 05,(ప్రజా జ్యోతి): గుడిపల్లి మండల కేంద్రంలో ఇప్పటి వరకు అద్దె భవనంలో కొనసాగుతున్న ఎమ్మార్వో తహసిల్దార్ కార్యాలయాన్ని తాత్కాలికంగా నూతన భవనంలోకి మార్చారు. శాశ్వత తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు, గుడిపల్లి గ్రామపంచాయతీ



ఎదురుగా ఇటీవలే ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించబడిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనంలోకి ఈ కార్యాలయాన్ని తరలించారు.నూతన భవనంలో కార్యకలాపాలు ప్రారంభమైన సందర్భంగా బుధవారం దేవరకొండ ఆర్డీవో పద్మప్రియ, ట్రైనీ సబ్ కలెక్టర్ పవన్ కుమార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మార్వో మధుహాసిని, గుడిపల్లి గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి బొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి సాదరంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గణపురం సర్పంచ్ తోటకూరి వెంకటయ్య, గుడిపల్లి పంచాయతీ సెక్రటరీ విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ అర్వపల్లి సీనయ్య, వార్డు సభ్యులు కత్తుల రమేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

'సురక్షా కా తిరంగా'లో భాగంగా భువనగిరిలో అవగాహన కార్యక్రమం

భువనగిరి ఆగస్ట్ 5 (ప్రజాజ్యోతి) డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్,నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్ర మత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ అన్నారు.'సురక్షా కా తిరంగా' కార్యక్రమంలో భాగంగా బుధవారం భువనగిరి పట్టణంలోని సుమంగళి



ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.భువనగిరి డీఎస్పీ రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.వ్యక్తిగత బ్యాంకింగ్,సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని అనుమానాస్పద లింకులు, కాల్స్,మెసేజ్‌లకు స్పందించే ముందు నిజానిజాలు నిర్ధారించుకోవాలని సూచించారు.ప్రముఖ సైబర్, ఫోరెన్సిక్ నిపుణుడు, సైటెక్ లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ సందీప్ ముదల్కర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ లైవ్ డెమోల ద్వారా ఫిషింగ్ ఓటీపీ మోసాలు,నకిలీ కాల్స్ సోషల్ మీడియా,ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాల తీరును వివరించి, వాటి నుంచి రక్షించుకునే మార్గాలను తెలియజేశారు.సైబర్ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకమనీ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు లక్ష్మీ నారాయణ, వినోద్ కుమార్ జిల్లాలోని డీఎస్పీలు,సీఐలు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే యువతకు ఉజ్వల భవిత

– విద్యార్థులకు ఎస్సై తేజస్విని సూచన

నడిగూడెం, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని నడిగూడెం ఎస్సై తేజస్విని అన్నారు. బుధవారం కెవిఎన్ ప్రభుత్వ జూనియర్



కళాశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల నివారణ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం కళాశాల ఆవరణలో యాంటీ డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. తొలిసారిగా కళాశాలకు విచ్చేసిన ఎస్సై తేజస్వినిని ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, స్టూడెంట్ కౌన్సిలర్ కొల్లు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల దుస్థితి పై ఎమ్మెల్యే సామెల్ ఆగ్రహం

- పాఠశాల అస్తవ్యస్తంగా మారడంతో ఎస్ఓ, వర్కర్లను మందలించిన ఎమ్మెల్యే
- పాఠశాల బూజు పట్టి లోపించిన పారిశుధ్యం
- వెంటనే డిఇఓ కు ఫోన్ చేసి పాఠశాల దుస్థితిని వివరించిన ఎమ్మెల్యే
- వెంటనే పాఠశాలలను సందర్శించి పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే నిర్ణయంపై విద్యార్థినుల సంతోషం

తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులను చూసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రూ.35.78 లక్షల నాబార్డు నిధులతో చేపట్టనున్న పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడి పరిస్థితులను చూసి సంబంధిత అధికారులను తీవ్రంగా మందలించారు. మొదటగా పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పాఠశాల ఆవరణ, తరగతి గదులు, గోడలు పరిశీలించారు. గోడలన్నీ బూజుతో నిండిపోవడం, తరగతి గదుల్లో మురికి పేరుకుపోవడం, పారిశుద్ధ్యం పూర్తిగా లోపించడం చూసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రత్యేక అధికారి (ఎస్ఓ) వసంతను పిలిచి పాఠశాల నిర్వహణ ఇలాగే ఉంటే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు. పక్కనే ఉన్న మండల విద్యాశాఖ





అధికారి (ఎంఈఓ) బోయిని లింగయ్యను ఉద్దేశించి, మండలంలోని పాఠశాలలను ఎంత తరచుగా పర్యవేక్షిస్తున్నారని నిలదీశారు. పర్యవేక్షణలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి అశోక్‌కు ఫోన్ చేసి పాఠశాలలో నెలకొన్న దుస్థితిని వివరించారు. వెంటనే కేజీబీవీని సందర్శించి సమగ్ర విచారణ చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఇతర కేజీబీవీ పాఠశాలలను కూడా ప్రత్యేకంగా తనిఖీ చేసి ఎక్కడా ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్వీపర్లను పిలిపించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రశ్నించారు. విద్యార్థినులు స్పందిస్తూ వారు విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని, పాఠశాల పరిశుభ్రతపై శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల్లో అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు. పాఠశాల అనేది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్ర స్థలం అని, అక్కడ పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అధికారుల తొలి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే, అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. అభివృద్ధి పనులతో పాటు పాఠశాలలో పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి గదుల నిర్వహణ వంటి అంశాలకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించడం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రత్యక్షంగా విని స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, ఎంఈఓ బోయిని లింగయ్య,పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ వీరబోయిన గంగరాజు యాదవ్, దాయం ఝాన్సీరెడ్డి, దాసరి శ్రీను, పోలెపాక రామచంద్రు, రేగటి వెంకటేష్, చింతకుంట్ల బాబు, తప్పట్ల శంకర్,మాచర్ల అనిల్, అజయ్, కొండ పరుశ, నల్ల రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ – కాగిత రామచంద్రాపురంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.

నడిగూడెం, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు దోసపాటి ప్రమీల, అలుగుపల్లి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, మండల వైద్యాధికారి డా. రమేష్ బాబు, అంగన్‌వాడీ సూపర్వైజర్ విజయ్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లు నాగేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, నవజాత శిశువుల ఆరోగ్యానికి తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలు, బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, స్థానిక వైద్య సిబ్బంది మహేశ్వరి,



అల్లాడి పద్మ, ఆశా కార్యకర్తలు ఉమ, ధనలక్ష్మి , కళ్యాణితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 19వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.కౌన్సిలర్ నిమ్మల కీర్తి లవన్ గౌడ్ ఆధ్వర్యంలో,ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకుడు పాషా సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఉచితంగా అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని వార్డు ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని, భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు.ప్రస్తుత జీవనశైలి,ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా కంటి సమస్యలు సహా అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటూ,ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సమాజ సేవా దృక్పథంతో శిబిరాన్ని నిర్వహించిన కౌన్సిలర్ షేక్ జహీర్,ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకుడు పాషాలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు,షేక్ జహీర్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్,జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం,కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్,నాగు నాయక్, గుణగంటి సైదులు,వార్డు కాంగ్రెస్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- విద్యావంతులే ఎక్కువగా మోసాల బారిన పడుతున్నారు
- సురక్షా కా తిరంగా-సైబర్ స్వతంత్ర తెలంగాణ' కార్యక్రమానికి శ్రీకారం
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 05(ప్రజాజ్యోతి): సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు,ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ సూచించారు.విద్యావంతులే అధికంగా సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని, అత్యాశ, అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకుని మోసగాళ్లు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని హెచ్చరించారు.స్వాతంత్ర్య మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా–సైబర్ స్వతంత్ర తెలంగాణ" కార్యక్రమాన్ని బుధవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చందన ఫార్మసీ కళాశాలలో ఎస్పీ నరసింహ ప్రారంభించారు.ఈ సందర్భంగా అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు,తక్కువ వడ్డీకే రుణాలు,బహుమతులు వచ్చాయంటూ వచ్చే ఫోన్ కాల్స్,సందేశాలు,సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దని సూచించారు.అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయకుండా,వ్యక్తిగత వివరాలు,బ్యాంకు సమాచారం,ఫొటోలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి బుధవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో "సైబర్ జాగృతి దివాస్" నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.యువత, విద్యార్థులు సైబర్ భద్రతపై పూర్తి అవగాహన కలిగి డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం పాటల రూపంలో సైబర్ మోసాల తీరును విద్యార్థులకు వివరించి చైతన్యం కల్పించింది.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ,రూరల్ ఎస్ఐ అనిల్,షీటీం ఎస్ఐ నీలిమ,కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థులు,సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది,రూరల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## నాయకత్వం అంటే బాధ్యత:ఎంఈఓ బి. లింగయ్య

- కొత్త విద్యార్థి నాయకులతో మేరీ మదర్ స్కూల్‌లో సందడి
- మేరీ మదర్ పాఠశాలలో ఘనంగా విద్యార్థి నాయకుల పదవీ స్వీకార కార్యక్రమం

తుంగతుర్తి, ఆగస్టు 5,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని మేరీ మదర్ స్కూల్‌లో 2026–27 విద్యా సంవత్సరానికి ఎన్నికైన విద్యార్థి నాయకుల పదవీ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నూతన విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేసి, తమ



బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి (ఎంఈఓ) బి. లింగయ్య మాట్లాడుతూ... నాయకత్వం అనేది అధికారం కాదని, బాధ్యతతో కూడిన సేవ అని పేర్కొన్నారు. ఒక మంచి నాయకుడు ప్రతి విద్యార్థి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదర్శప్రాయంగా వ్యవహరించాలని సూచించారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, సమష్టి కృషితో ముందుకు సాగితే మంచి నాయకులుగా గుర్తింపు పొందుతారని విద్యార్థులకు తెలిపారు. కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులను అభినందించిన ఆయన, ఈ విద్యా సంవత్సరం మొత్తం బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ టానియా, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మేరీనా, స్టాఫ్ సెక్రటరీ మిస్టర్ సతీష్, మేనేజ్‌మెంట్ సిస్టర్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యం కోసం వస్తే ప్రైవేటుకు సిఫారసు చేస్తున్నారు..!

రోగులను ఇబ్బంది పెడుతున్న సిబ్బంది తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, ఆగస్టు 05,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడప్రాంతీయ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు కొంతమంది సిబ్బంది, డాక్టర్లు ప్రైవేట్ ఆస్పత్రులను ప్రైవేటు అంబులెన్స్ లను ఎంకరేజ్ చేస్తూ సామాన్య పేద ప్రజలు ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే చుక్కలు చూపిస్తున్నారంటూ బుధవారం మిర్యాలగూడ లో బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా



పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం కోసం వచ్చిన పేషంట్లను ఆసుపత్రి సిబ్బంది బయటకు టెస్టులు పంపడం కానీ మెడిసిన్స్ కోసం పేషెంట్లను పంపేయడం గాని జరుగుతుం దన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అట్టి వారిపై చర్యలు తీసుకుంటూ ప్రజాప్రయోజనార్థం ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించా లని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి వన్ టౌన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు బంటుగిరి,కొంగర వెంకటరమణ,మూలా రాజిరెడ్డి,సీనియర్ నాయకులు బంటు సైదులు,రేపాల పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, చిల్లంచర్ల అభి, కంచుకొమ్ముల వేణు, నక్కరవి,చిలుకూరి వెంకటేశ్వర్లు,మొదాల అశోక్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గోనె కవితారెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి ప్రవీణ్,బంటు శివ తదితరులు పాల్గొన్నారు.

## పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం



**జహీరాబాద్, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం, రైతులు పంటల యాజమాన్య పద్ధతులను శాస్త్రీయంగా అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. మంగళవారం ఝరాసంగం మండలంలోని సిద్ధాపూర్ రైతు వేదిక లో నిర్వహించిన పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమంలో రైతులకు సోయాబీన్, కంది, పెసర మినుము పత్తి పంటల సాగులో అనుసరించాల్సిన ఆధునిక వ్యవసాయ పద్ధతులపై వివరించారు. ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త రమేష్ మరియు వ్యవసాయ అధికారి టెక్నికల్ వినోద్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన మొక్కల సాంద్రత, సమతుల్య ఎరువుల వినియోగం, కలుపు నివారణ, సమగ్ర పురుగు మరియు తెగుళ్ల యాజమాన్యం, పంటల పెరుగుదల దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ షరీఫ్ మియా, ఉప సర్పంచ్ విమలమ్మ పాక్స్ వైస్ చైర్మన్ సంజీవ్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి సుకుమార్, రైతులు సంగమేశ్వర్, మోయిజ్, రాములు మహమ్మద్, యేసురత్నం, సుభాష్ రెడ్డి పెంటన్న తదితరులు పాల్గొనారు. హా

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

● సీఐ సుధీర్ కుమార్





**పటాన్‌చెరు (ప్రజాజ్యోతి)** జాగృతి దివస్ సందర్భంగా ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో టీజీ మోడల్ కళాశాలలో బుధవారం "సురక్షా తిరంగా--సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిస కాకుండా జాగ్రత్త పడాలని, అపరిచితులు పంపే ఎూఖ ఫైళ్లు, అనుమానాస్పద లింకులు, ఘ= కోడ్‌లను క్లిక్ చేయవద్దని సూచించారు. అలాంటి చర్యల వల్ల మొబైల్ ఫోన్లు హ్యాక్ కావడంతో పాటు వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని సూచించారు. ఓ టి పి,యూ పి ఐ, ఎటిఎం బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను నిర్లక్ష్యంగా పంచుకోవద్దని సూచించారు. నకిలీ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, లాటరీలు, పెట్టుబడులు, గేమింగ్ రివార్డుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. అప్రమత్తతే సైబర్ నేరాల నివారణకు ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సుధీర్ కుమార్, ఎస్ ఐ లు అక్షిత, కిష్టా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజక వర్గంలో
## ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు



**జహీరాబాద్, ఆగస్టు 05(ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు సిపిఐ పాదయాత్రలు నిర్వహిస్తున్నటువంటి పోస్టర్లను సిపిఐ నాయకులు బుధవారం రోజు పార్టీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది అనంతరం సిపిఐ డివిజన్ కార్యదర్శి కే నర్సింలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను వ్యతిరేకిస్తూ ఈ యొక్క పాదయాత్రలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అరికడుతూ ప్రజా సమస్యలపై నిలదీస్తూ వార్డ్ వార్డుల్లో గ్రామ గ్రామాల్లో ఈ యొక్క పాదయాత్రలో చేపడుతున్నామని ఆయన అన్నారు పెట్రోల్ మరియు డీజిల్ ఇంధనం ధరలు పెరిగిపోయాయని వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రోజు వారి నిత్యవసర వస్తువుల ధరలు బగ్గు మంటున్నాయని అందుకని బిజెపి ప్రభుత్వాన్ని బదలావ్ జరూరి హై మార్పు కావాలని అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ద్రవల్పన విస్తరిస్తున్న అసమనతలు బలహీనపడిన గ్రామాణ ఆర్థిక వ్యవస్థ కుచిన్సుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రేకత లను ఎదుర్కొంటుంది. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానం కావాలి కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాలపై వైపునకు మళ్లిస్తున్నారు. సామాన్య పౌరులు రోజువారి సమస్యలను పరిష్కరించ దానికి బదులుగా బిజెపి ఆర్ఎస్ఎస్ పదే పదే మతపరమైన ధ్రువీకరణ మానసిక విజ్ఞప్తులు మరియు సృష్టించబడిన వివాదాలు వైపు మొగ్గు చూపుతున్నాయి. జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి మతాన్ని వాడు కుంటున్నారు అన్ని అన్నారు. మార్కెట్కు వెళ్ళినప్పుడు ప్రతిసారి తిరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ ఆదాయాలు పెరగడం లేదని చేదు నిజం ప్రజలకు గుర్తొస్తూనే ఉంది ఆహార పదార్థాలు వంట గ్యాస్ రావణ విద్యుత్ వైద్యం మరియు విద్య ఖర్చులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. మరోవైపు దినసరి కూలీలు తమ ప్రాథమిక అవసరా లను తీర్చుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. కేవలం బతకడం కోసమే పేద పేదలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు రైతులు పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు అనిచిత ఆదాయాలు పెరుక్కుపోతున్న అప్పులు ఊపిరి ఎదుర్కొం టున్నారు దేశవ్యాప్తంగా రైతులు సుదీర్ఘ పోరాటాలు చేసినప్పటికీ కనీసం మద్దతు ధర ఎంఎస్పీకి చట్టపరమైన హామీ కల్పించాలని డిమాండ్ ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు నిత్యవసర వస్తువుల ధరలను పెరుగుదలను తక్షణమే అరికట్టాలని సార్వత్రిక విద్య ఆరోగ్యం అందుబాటులోకి తేవాలని పంట లకు కనీస మద్దతుధరకు షెట్టబద్ధత కల్పించా లని ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగం కల్పించాలని మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని కార్మికుల హక్కులను పరిక్షించాలని బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునర్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిక్షించాలని దళిత ఆదివాసుల పై ఆకృత్యా లను దాడులను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో ఉంటుందని దాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు శంకర్, చిన్న, తాజుద్దీన్, బీర్బల్, సలావుద్దీన్, గౌస్, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి సేవాసంఘం పాతకేరి
## ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం









**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** సదాశివపేట పట్టణంలోని పాతకేరిలో పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు చిల్వేరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్, చేనేత సహకార సంఘం చింతా గోపాల్, అశోక్, కరుణాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి కులబాంధవులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని మేకలను బలి ఇచ్చి, వస్త్రాలు సమర్పించి, ఓడి బియ్యాన్ని సమర్పించారు. అనంతరం బోనాలను దుర్గాభవాని ఆలయం వరకు డప్పు చప్పుళ్లు, మేళతాళాలు, వాయిద్యాలు, ఆటపాటల నడుమ భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ న్యాలం అర్జున్ ఫణిక్రిష్ణ, పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు చిల్వేరి రవి, ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రభు, ఉపాధ్యక్షుడు మేకల జనార్ధన్, ప్రచార కార్యదర్శి సోమ శంకర్, ముఖ్య సలహాదారులు చిల్వేరి వెంకటేశం, రుమాండ్ల రాజు, నెల్లి క్రిష్ణ, మధునాల శివాజీ, అమృతం స్వామి, బిజ్జరాజు, కార్యవర్గ సభ్యులు పద్మ మాణిక్యం,మాదాసు రాజు, పరమదాసు, జగన్నాథం, కొంగరి నర్సింలు, ఇమ్మడిశెట్టి గోపాల్ తదితరులు, పద్మశాలి కులబాంధవులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## చంద్రానిపల్లిలో మహిళా భవనానికి భూమిపూజ



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 5** ఇందల్వాయి మండలం చంద్రాయన్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ (చీ=జు+టా) నిధుల నుంచి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా భవనానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ అరటి రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనంతరావు, ఏఈ, గ్రామ శాఖ అధ్యక్షురాలు నరసవ, వీడీసీ చైర్మన్ సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉపయోగపడే విధంగా భవన నిర్మాణాన్ని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక అధ్యక్షులు దత్తు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి గంగాధర్ మల్లయ్య శ్రీనివాస్ రెడ్డి ఎస్ మురళి శ్రీధర్ గౌడ్ బీర్ సింగ్ రవి గౌడ్ రమేష్ పంచాయతీ కార్యదర్శి అరుణ కారోబార్ రాజా గౌడ్ గంగాధర్ గంగారం మేస్త్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఆగస్టు. 5** ఇందల్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చింతల కిషన్, ఉపాధ్యక్షుడిగా లౌడియా మహిపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శులుగా బద్దం రెడ్డి మరియు తోట భూమేష్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులను కూడా ఎంపిక చేశారు. ఈ కమిటీని డాక్టర్ భూపతి రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు చింతల కిషన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు

## ఇందల్వాయి మండల నూతన కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 5** ఇందల్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి హాజరై నూతన కమిటీని అభినందించారు. సమావేశంలో చింతల కిషన్‌ను మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకుని, నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ, "సీనియర్ కార్యకర్తలే పార్టీకి పునాదులు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడుతున్న కార్యకర్తల సేవలను ఎప్పటికీ మరువలేం" అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ, వారిని కలుపుకుని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత సీనియర్ నాయకులదేనని పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసిమెలిసి పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలనిఎ సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముప్ప గంగారెడ్డి మునిపల్లి సాయిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్ఐసి గంగాధర్ దశరథ్ బైరయ్య శ్రీనివాస్ లోకని గంగారం నూతన కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు క్యాసంపల్లి తాండాలో ఇల్లు కూలింది

● బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 5 ప్రజా జ్యోతి** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తాండాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తాండాకు చెందిన గుగ్లోత్ సుందల్ నివాస గృహం భారీ వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. ఒక్కసారిగా ఇల్లు నేలమట్టం కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తంగా బయటకు రావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అందరికీ ఊరటనిచ్చింది. ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, ధాన్యం, దుస్తులు, ఇతర విలువైన వస్తువులు శిథిలాల కింద పడి దెబ్బతినడంతో బాధిత కుటుంబానికి గణనీయమైన ఆస్తి నష్టం వాటిల్లింది. సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. కూలిపోయిన ఇంటిని పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున అందే సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీను మాట్లాడుతూ, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామంలో పలు ఇళ్లు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణ ఆర్థిక సహాయం, గృహ నిర్మాణానికి అవసరమైన మద్దతు అందించాలని సంబంధిత అధికారులను కోరనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, జీపీఓ బలరాం మాట్లాడుతూ, నష్టం వివరాలను నమోదు చేసి సంబంధిత శాఖలకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. వర్షాల నేపథ్యంలో గ్రామంలోని ఇతర ప్రమాదకర ఇళ్లను కూడా గుర్తించి అవసరమైన జాగ్రత్త చర్యలు చేపడతామని వెల్లడించారు. ఉపసర్పంచ్ సంధ్య, వార్డు సభ్యులు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా బలహీనంగా మారిన ఇళ్లలో నివసించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీను, ఉపసర్పంచ్ సంధ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, జీపీఓ బలరాం, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని గ్రామస్తులు భరోసా కల్పించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు

● తెలంగాణ చరిత్ర, ఉద్యమ స్ఫూర్తిని యువతకు చేరవేసే దిశగా టాస్క్ ప్రత్యేక కార్యక్రమం

● ఇంటర్, డిగ్రీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి ● టాస్క్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత మేధావి, విద్యావేత్త, ఉద్యమ సిద్ధాంతకర్త, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సమాలోచన అధ్యయన కేంద్రం (టాస్క్) జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి నిర్వహించనున్న ఈ పోటీలలో "ప్రొఫెసర్ జయశంకర్ సార్ వారసత్వం -- నేటితరం బాధ్యత" అనే సమకాలీన అంశంపై విద్యార్థులు తమ వ్యాసాలను సమర్పించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య విలువలు, యువత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులు లోతైన అవగాహనతో తమ ఆలోచనలను వ్యక్తపరిచేలా ఈ పోటీలను రూపొందించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ బాలు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, తెలంగాణ సమాజానికి మార్గనిర్దేశం చేసిన మహోన్నత ఆలోచనాపరుడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన చారిత్రక, సామాజిక, ఆర్థిక అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత తమ విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యతను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు, విలువలు, తెలంగాణ పట్ల ఆయనకున్న నిబద్ధతను నేటి తరానికి చేరవేయాలనే లక్ష్యంతో ఈ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు కేవలం పోటీల కోసమే కాకుండా తెలంగాణ చరిత్రను అధ్యయనం చేసి, సమాజ నిర్మాణంలో తమ పాత్రను గుర్తించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో రచనా నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన, సామాజిక అవగాహన, తెలంగాణ చరిత్రపై ఆసక్తి, ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుత దృక్పథం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. పోటీలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భావ వ్యక్తీకరణకు, సృజనాత్మకతకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు తమ విద్యార్థులను ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని డాక్టర్ బాలు కోరారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు ప్రత్యేక గుర్తింపు అందజేయనున్నట్లు తెలిపారు. విజేతలను ప్రత్యేక కార్యక్రమంలో సత్కరించడం ద్వారా ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ పోటీలకు సంబంధించి నమోదు, పాల్గొనే విధానం, ఇతర వివరాల కోసం 9492874006 నంబర్‌ను సంప్రదించాలని డాక్టర్ బాలు కోరారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమ వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత నేటి యువతపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టాస్క్ తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యతో పాటు ఆత్మరక్షణపై ప్రత్యేక దృష్టి

★ వెల్దుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు కరాటే, యోగా ప్రత్యేక శిక్షణ



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 05:** విద్యార్థుల సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా చేసుకుని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే, యోగా శిక్షణ కార్యక్రమాలను బుధవారం ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ప్రారంభించారు. విద్యతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మరక్షణ నైపుణ్యాలు ప్రతి విద్యార్థికి అవసరమనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాలను ఈ విద్యా సంవత్సరం నుంచి నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజూ నిర్వహించే ఈ శిక్షణలో యోగా శిక్షకురాలు ఇందిరా విద్యార్థులకు యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి అంశాల్లో శిక్షణ అందిస్తుండగా, కరాటే మాస్టర్ ఈ. వైష్ణవి ఆత్మరక్షణ విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించే కరాటే శిక్షణను అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ఆరోగ్యం, మానసిక స్థైర్యం, ఆత్మరక్షణ నైపుణ్యాలు కూడా విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థి యోగా, కరాటే శిక్షణలో క్రమం తప్పకుండా పాల్గొని ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, అర్చన, వెంకటస్వామి, నవనీత, అమూల్య, జయసుధ, శైలజ తదితరులు పాల్గొన్నారు.





# చిల్లర రాజకీయాలు మానుకోవాలి

★ బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక



**చిన్నకోడూరు,ఆగస్టు05, (ప్రజాజ్యోతి):-** ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీసే ప్రజానాయకుడు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్ అన్నారు.బుధవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తాంత్రిక పూజలంటూ హరీష్ రావు పై కాంగ్రెస్ పార్టీ నేతలు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పరిష్కరించాలి తప్పితే ప్రజల దృష్టిని మరలించేందుకు అసత్య ప్రచారాలు చేయటం తగదన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్న హరీష్ రావును ఎదురుకోలేకనే వ్యక్తిగత విమర్శలకు దిగుతూ అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మొదలుకొని గ్రామస్థాయి కార్యకర్త వరకు ఇతర పార్టీ నాయకులను దుర్భాషలాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటైందన్నారు. మిడ్ మానేరుకు వచ్చే నీళ్లు గోదావరి జలాలు కావా అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హరీష్ రావు పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. భారస అంటేనే ఉద్యమ పార్టీ అనే క్షుద్ర పూజలు తాంత్రిక పూజలు చేసే అలవాటు తమకు లేదన్నారు. తాంత్రిక పూజలు చేసే అలవాటు కాంగ్రెస్ నాయకులకు ఉందంటూ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే అవినీతిని ప్రశ్నిస్తే విమర్శలు చేయటం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు చేస్తున్న అవినీతి సంగతేంది అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రెండున్నర సంవత్సరాలలో 400 కోట్ల అవినీతికి పాల్పడి బ్యాంకులకు అప్పులు కట్టుకున్నాడని ఆరోపించారు. చిల్లర మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని ప్రజా సమస్యల పరిష్కారం,రైతు సంక్షేమం పట్ల దృష్టి సారించాలన్నారు. మరోమారు చిల్లర మాటలు మాట్లాడితే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను ప్రజాక్షేత్రంలో తిరగకుండా చేస్తామంటూ హెచ్చరించారు. సమావేశంలో మెట్పల్లి సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు ఉమేష్ చంద్ర, కాల్వ ఎల్లయ్య, వైకుంఠం, సామల మధు, జంగిటి శ్రీనివాస్, వినయ్ రెడ్డి, నరసింహారెడ్డి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, భానుచందర్ తదితరులున్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి

★ విద్యుత్ శాఖ ఎస్ఈకి సిద్దిపేట జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా వినతి



**సిద్దిపేట అర్బన్, ఆగస్టు5(ప్రజాజ్యోతి):-** రైతులకు నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయానికి విద్యుత్ అత్యంత కీలకమైనదని, ప్రస్తుతం జిల్లాలో రైతులు అనేక విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.విద్యుత్ సరఫరాకు నిర్దిష్ట సమయపాలన లేకపోవడంతో రైతులు రాత్రింబవళ్లు మోటార్ల స్టార్టర్ల వద్దే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటోందని అన్నారు. ఓవర్లోడ్‌తో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని,పంట పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న లూజ్ విద్యుత్ స్తంభాలను వెంటనే బిగించాలని డిమాండ్ చేశారు. పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను వీలైనంత వరకు రహదారి పక్కకు మార్చి నిర్వహణ పనులు సులభంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.ప్రతి సబ్‌స్టేషన్ పరిధిలో సీఎల్,జేఎల్ఎం,ఏఎల్ఎం సిబ్బందిని రైతులకు అందుబాటులో ఉంచి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని,లో వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా నివారించి తగిన వోల్టేజ్‌తో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను అత్యవసరంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని,రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ స్పందించాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి బీజేపీ నంగునూరు మండల్ అధ్యక్షులు చౌడిచర్ల వెంకటరామిరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తినేని రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నత్తి తిరుమల్ రెడ్డి,ఉపాధ్యక్షులు పరకాల తిరుపతిరెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్కంటి ఏకొండ,సుతారి కార్తీక్ ముదిరాజ్ మరియు జిల్లా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన

★ అపరిచిత సందేశాలకు దూరంగా ఉండండి

★ సైబర్ భద్రతపై పోలీసుల హెచ్చరిక ★ తూప్రాన్ ఎస్ఐ గంగరాజు



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 05:** ఆగస్టు నెల తొలి బుధవారం నిర్వహించే సైబర్ జాగృతి దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మండలంలోని గణ్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొని నేటి కాలంలో పెరుగుతున్న సైబర్ మోసాల గురించి విద్యార్థులకు వివరించారు. నకిలీ సందేశాలు, మోసపూరిత వెబ్ చిరునామాలు, నకిలీ ఉద్యోగాలు, తప్పుడు



పెట్టుబడి పథకాలు, బ్యాంకు ఖాతా వివరాలు, రహస్య సంఖ్యలు, ఒకసారి మాత్రమే ఉపయోగించే ధృవీకరణ సంఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.అలాగే సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, సందేశాలు, వెబ్ చిరునామాలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సహాయ సంఖ్యకు సమాచారం అందించాలని, జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు వేదికలో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండటంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో
# విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణపై చైతన్యం

★ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్ట్ 05:** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్‌లోని ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం సామాజిక బాధ్యత అని తెలిపారు. పచ్చదనమే ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు పునాది అని పేర్కొంటూ విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.

# హరితహారం చెట్లను నరికితే కఠిన చర్యలు



**సిద్దిపేట రూరల్, ఆగస్టు 05 ,(ప్రజాజ్యోతి):** చింతమడక--సీతారాంపల్లి ప్రధాన రహదారి వెంట హరితహారం కింద నాటిన చెట్లను అక్రమంగా నరికివేస్తున్న ఘటనపై సిద్దిపేట రూరల్ మండల ప్రత్యేక అధికారి డా. ప్రియాంక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆమె సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చెట్లను తొలగించడంతో పాటు రహదారి అంచుల వరకు భూమిని చదును చేస్తున్న తీరును గుర్తించారు.ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అధికారులను వెంటనే సంఘటనా స్థలానికి రప్పించి వివరణ కోరిన ప్రత్యేక అధికారి, హరితహారం చెట్లను తొలగించిన రైతులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, పంచాయతీ పాలకవర్గం ఆర్అండ్‌బీ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా సమయానికి స్పందించకపోవడంతో చెట్ల నరికివేత నిరాటంకంగా కొనసాగుతోందని గ్రామస్థులు ప్రత్యేక అధికారికి వివరించారు.హరితహారం లక్ష్యాలకు విరుద్ధంగా జరుగుతున్న చెట్ల నరికివేతను వెంటనే అరికట్టి, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లీశ్వరి, సర్పంచ్ చింతల రత్నాకర్ గౌడ్, ఉపసర్పంచ్ మిట్టపల్లి సుధాకర్, వార్డు సభ్యుడు గుర్రం రాజశేఖర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కిష్టారెడ్డి, నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

★ వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్

**చేర్యాల ఆగస్టు 05(ప్రజాజ్యోతి):** జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చేర్యాల 6వ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉమా శ్రీధర్ మాట్లాడుతూ నవజాత శిశువుకు జననం అనంతరం వెంటనే ముర్రుపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. ముర్రుపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు సంపూర్ణ పోషకాహారాన్ని అందిస్తాయని చెప్పారు. ప్రతి తల్లి మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం తల్లిపాలతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం నిర్వహించారు. అలాగే ఆరు నెలలు నిండిన చిన్నారులకు వైస్ చైర్ పర్సన్, సూపర్ వైజర్ నాగమణి చేతుల మీదుగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దూలం శోభ, ఆయా బాలలక్ష్మి, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 10న "క్విట్ కార్పొరేట్ జైల్ బరో"

★ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట్ మావో పిలుపు



**చేర్యాల ఆగస్టు 05 (ప్రజాజ్యోతి):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న "క్విట్ కార్పొరేట్ జైల్ బరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు.బుధవారం చేర్యాలలో జరిగిన ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెంకట్ మావో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లు, ఉపాధి హామీ నిధుల కోత, రైతు వ్యతిరేక విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక,రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న సిద్దిపేట జిల్లాలోని అన్ని మండల, మున్సిపల్, జిల్లా కేంద్రాల్లో జరిగే జైల్ బరోలో రైతులు, వ్యవసాయ కార్మికులు, సిఐటియు అనుబంధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు ఆముదాల నర్సిరెడ్డి, బియ్య సిద్దులు, సిఐటియు జిల్లా నాయకురాలు ఇప్పకాయల శోభ, నంగి మైసయ్య, జక్కుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు అమృతం

★ ఘనంగా తల్లిపాల వారోత్సవా వేడుకలు
★ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వాలి
★ బాలింతలకు శ్రీమంత కార్యక్రమం నిర్వాహణ
★ 1 వ వార్డు కౌన్సిలర్ కొటగల్ల రమ్య- రాజేష్





**దుబ్బాక ప్రతినిధి , ఆగస్టు 05( ప్రజా జ్యోతి)** శిశువుకు సంపూర్ణ పోషకాహారం ద్వారానే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, దుబ్బాక 1 వ వార్డు కౌన్సిలర్ కోటగల్ల రమ్య- రాజేష్ అన్నారు. బుధవారం రోజున ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా 14 వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి తో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరం అన్నారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం లభించుతుందన్నారు. తల్లిపాలు శిశువుకు సహజ రక్షణ కోసం కవచంలా పనిచేస్తాయని, తల్లులు అపోహలకు నమ్మకుండా వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనూరాధ, బి ఎల్ ఓ శిరీష , గర్భిణీలు , బాలింతలు చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

# అపరిచితులకు ఓటీపీలు చెప్పొద్దు

★ చేర్యాలలో 'సురక్షా తిరంగా సైబర్' ర్యాలీ

**చేర్యాల, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే మోసాల నుంచి రక్షణ పొందవచ్చని పోలీసులు స్పష్టం చేశారు. 'సురక్షా తిరంగా సైబర్' కార్యక్రమంలో భాగంగా బుధవారం చేర్యాల పట్టణంలోని రహదారిపై కళాశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం వాసవి గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సైబర్ నేరాలు జరిగే తీరుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... అపరిచితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు,వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు.ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని కోరారు.అనంతరం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐ బానోత్ రమేష్ నాయక్, ఎస్ఐలు అపూర్వ రెడ్డి, మహేష్, ఆశీఫ్, పోలీసు సిబ్బందితో పాటు శ్రీ వింద్యా, గౌతమి, సుమిత్రా కాలేజీల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

★ వైద్యులు ఆశా, సంగీత







**ములుగు, ఆగస్టు5 (ప్రజాజ్యోతి)** తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష అని ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, తల్లిపాలు శిశువుకు మొదటి వ్యాక్సిన్ వంటిదని ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని హంస హోమియోపతి వైద్యులు ఆశ,సంగీత తెలిపారు.బుధవారం లక్ష్మక్క పల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు,గర్భిణీలకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హంస హోమియోపతి మెడికల్ కళాశాల తృతీయ సంవత్సరం చదువుతున్న బిహెచ్ఎంఎస్ విద్యార్థులు బాలింతలు,గర్భిణీలకు పిల్లల సంరక్షణ పై ప్రత్యక్షంగా ప్రదర్శన నిర్వహించి శిశువును సరైన విధంగా ఒడిలో ఉంచే పద్ధతి,శిశువుకు తల్లిపాలు పట్టించే సరైన విధానం,భంగిమ,మరియు సరైన విధానంలో లాచింగ్ పద్ధతి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా,నూరూస్ సహేర్ ఖాన్,బాలింతలు,గర్భిణీ స్త్రీలు,పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం

- మహిళల రక్షణ, సైబర్ భద్రత విద్యార్థులకు అవగాహన
- బాల్య వివాహాలు, డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు సూచనలు





**పరిగి, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ స్నేహా మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇన్‌చార్జి నర్సిములు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్-100, షీ టీం హెల్ప్‌లైన్-181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలు అలాగే సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్సై గోపాల్, కళాబృందం ఇన్‌చార్జి అశోక్ తోపాటు బృంద సభ్యులు, కళాశాల విద్యార్థులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు

## తల్లిపాలు - శిశువు తొలి హక్కు... ఆరోగ్యవంతమైన భారతానికి తొలి అడుగు

- ప్రపంచ తల్లిపాల వారోత్సవం ప్రత్యేకం



**నాగారం, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి) :** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రతి కుటుంబం, వైద్యులు, సమాజం ఉమ్మడి బాధ్యత అని ప్రముఖ ప్రసూతి, స్త్రీరోగ నిపుణురాలు, అధిక ప్రమాద గర్భధారణలు మరియు సురక్షిత ప్రసవాల నిపుణురాలు డాక్టర్ స్వాతి చక్రవర్తి పేర్కొన్నారు. 23 సంవత్సరాలుగా వేలాది మంది తల్లులు, శిశువులకు వైద్య సేవలు అందిస్తున్న ఆమె మాట్లాడుతూ, "తల్లిపాలు ప్రతి శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి హక్కు. అవి కేవలం ఆహారం కాదు... జీవితాంతం ఆరోగ్యాన్ని కాపాడే సహజ రక్షణ కవచం. తల్లి ప్రేమ, మమకారం, భద్రత, ఆరోగ్యం అన్నీ తల్లిపాలలోనే నిక్షిప్తమై ఉంటాయి" అని అన్నారు. ఆధునిక వైద్యశాస్త్రం, ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత ప్రభుత్వ ఆరోగ్య మార్గదర్శకాలు అన్నీ ఒకే విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయని డాక్టర్ స్వాతి చక్రవర్తి వివరించారు. పుట్టిన శిశువుకు మొదటి ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ సమయంలో నీరు, తేనె, ఆవుపాలు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. తల్లిపాలే శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు, ప్రతిరక్షకాలను సహజసిద్ధంగా అందించే సంపూర్ణ ఆహారమని పేర్కొన్నారు. ప్రసవం అనంతరం వచ్చే పసుపురంగు తొలి పాలు కోలాస్ట్రం శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి ఔషధమని ఆమె వివరించారు. ఇందులో ఉండే ప్రతిరక్షకాలు శిశువులో రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి న్యూమోనియా, విరేచనాలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, అలర్జీలు, చెవి ఇన్‌ఫెక్షన్లు, జీర్ణ సంబంధిత వ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. తల్లిపాలు తాగే పిల్లల్లో భవిష్యత్తులో మధుమేహం, ఊబకాయం, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా గణనీయంగా తగ్గుతుందని చెప్పారు.

తల్లిపాలు శిశువు మెదడు ఎదుగుదలకు అత్యంత కీలకమని, మేధస్సు, జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని డాక్టర్ స్వాతి చక్రవర్తి పేర్కొన్నారు. తల్లి ఒడిలో పాలుతాగే సమయంలో ఏర్పడే భావోద్వేగ అనుబంధం శిశువులో ఆత్మవిశ్వాసం, భద్రతాభావం, మానసిక స్థిరత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. తల్లి--బిడ్డల మధ్య జీవితాంతం నిలిచే అనుబంధానికి తల్లిపాలే బలమైన పునాది అని చెప్పారు.

తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆమె వివరించారు. ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడం, శరీర బరువు నియంత్రణలోకి రావడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ల ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలతో పాటు ప్రసవానంతర మానసిక ఒత్తిడి తగ్గి తల్లిలో ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత పెరుగుతాయని తెలిపారు.

సాధారణ ప్రసవం జరిగినట్లయితే మొదటి గంటలోనే, సిజేరియన్ ప్రసవం జరిగినా తల్లి ఆరోగ్య పరిస్థితి అనుమతించిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వాలని ఆమె సూచించారు. ప్రతి రెండు నుంచి మూడు గంటలకు ఒకసారి లేదా బిడ్డ కోరినప్పుడల్లా పాలివ్వాలని, పాలు తాగిన తర్వాత బిడ్డను భుజంపై ఉంచి మెల్లగా జోకొట్టడం ద్వారా వాంతులు వచ్చే అవకాశాన్ని తగ్గించవచ్చని తెలిపారు. సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న కొన్ని అపోహలు శిశువుల ఆరోగ్యానికి హానికరమని డాక్టర్ స్వాతి చక్రవర్తి ఆందోళన వ్యక్తం చేశారు. తొలి పాలను పారబోయడం, తల్లి అనారోగ్యంగా ఉంటే పాలు ఇవ్వకూడదని భావించడం, ఆవు లేదా గేదె పాలు తల్లిపాలకు ప్రత్యామ్నాయమని అనుకోవడం వంటి అపోహలను పూర్తిగా విడనాడాలని కోరారు. గర్భధారణ సమయంలోనే తల్లిపాల ప్రాముఖ్యతపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు.

ఉద్యోగం చేసే తల్లులు కూడా తల్లిపాలను కొనసాగించేందుకు కుటుంబ సభ్యులు, కార్యాలయ యాజమాన్యాలు సహకరించాలని, తల్లిపాలను ప్రోత్సహించే వాతావరణం కల్పించడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు.

"తల్లిపాలు ఎలాంటి పరిశ్రమ తయారు చేయలేని, ఎంత ధనం వెచ్చించినా కొనలేని ప్రకృతి ప్రసాదం. ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా ప్రతి కుటుంబం సంకల్పిస్తేనే ఆరోగ్యవంతమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజం, ఆరోగ్యవంతమైన భారతదేశం నిర్మించగలం. ప్రపంచ తల్లిపాల వారోత్సవం ప్రతి ఒక్కరిలో బాధ్యతను గుర్తు చేసే ఆరోగ్య ఉద్యమంగా మారాలి" అని డాక్టర్ స్వాతి చక్రవర్తి పిలుపునిచ్చారు.

డాక్టర్ స్వాతి చక్రవర్తి గురించి సీనియర్ ప్రసూతి మరియు స్త్రీరోగ నిపుణురాలు అధిక ప్రమాద గర్భధారణలు మరియు సురక్షిత ప్రసవాల నిపుణురాలు 23 సంవత్సరాల విశిష్ట వైద్య అనుభవం మహిళల ఆరోగ్యం, గర్భిణీ సంరక్షణ, సురక్షిత ప్రసవాలు, తల్లిపాల ప్రోత్సాహం మరియు తల్లి--శిశు సంక్షేమ సేవల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖ వైద్య నిపుణురాలు.

## పేదలకు అండగా నిలిచి న్యాయాన్ని బతికించాలి

- మక్తగూడ ఉప సర్పంచ్ రాములు గౌడ్
- నూతన సీఐ నాగార్జున రెడ్డి సన్మానించిన ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు



**కొత్తూర్ ఆగస్టు 05 (ప్రజా జ్యోతి) :** పేదలకు అండగా నిలిచి న్యాయాన్ని బతికించాలని మక్తగూడ ఉప సర్పంచ్ రాములు గౌడ్ అన్నారు. బుధవారం కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలని,యువత పెడదోవ పట్టకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని సిఐని కోరినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బీటెక్ రాందాస్,కట్నా శ్రీను,శివ లింగం,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి..?

- నిలిచిపోయిన పనులపై డాక్టర్ మెతుకు ఆనంద్ ఆగ్రహం
- వికారాబాద్‌లో అధికార పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్షం
- అభివృద్ధి అంశాలపై వేడెక్కిన రాజకీయాలు










**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5(ప్రజాజ్యోతి) :** వికారాబాద్ పట్టణంలో అభివృద్ధి పనులు కేవలం శిలాఫలకాలకే పరిమితమవుతున్నాయా..? కోట్ల రూపాయలతో ప్రారంభించిన ప్రాజెక్టులు మధ్యలోనే నిలిచిపోవడం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమా..? అనే ప్రశ్నలు మరోసారి ప్రజల ముందుకు వచ్చాయి.

వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బుధవారం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని సందర్శించి, అక్కడి రైతులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతుల ఆవేదనను విన్న అనంతరం వెంటనే మార్కెట్ సెక్రటరీకి ఫోన్ చేసి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, మార్కెట్‌లో రైతులకు తాగునీటి సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్లు లేనివిషయం, చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం, ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా అందడం వంటి సమస్యలను ఎత్తిచూపారు. కోట్ల రూపాయలతో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. అదే రోజు వికారాబాద్‌లో నాలుగు సూట్ల గెస్ట్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి రెండేళ్లు పూర్తైన సందర్భంగా, పూర్తికాని నిర్మాణానికి ప్రతీకగా శిలాఫలకం వద్ద ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలమాలలు వేసి, అగర్బత్తీలు వెలిగించి, కేక్ కట్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, ప్రజల సొమ్ముతో ప్రారంభించిన గెస్ట్ హౌస్ నిర్మాణం రెండేళ్లు గడిచినా పూర్తి కాకపోవడం ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు కేవలం శిలాఫలకాలకే పరిమితం కావద్దని, వెంటనే నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రస్తుత ఎమ్మెల్యే, స్పీకర్‌ను డిమాండ్ చేశారు. "రైతు సంక్షేమమే నిజమైన అభివృద్ధికి పునాది. నిలిచిపోయిన పనులను పూర్తి చేయడం, రైతుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు.

వికారాబాద్‌లో అభివృద్ధి పనులు ఆలస్యం కావడం, మౌలిక సదుపాయాల లోపం, ప్రజా ప్రాజెక్టులు నిలిచిపోవడం వంటి అంశాలు రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. వికారాబాద్ లో నాలుగు సూట్ల గెస్ట్ హౌస్ నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకుల తో కలిసి శిలాఫలకానికి పూలమాలవేసి ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించి వినూత్న నిరసన తెలుపడంతో స్థానిక ప్రజలు ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారు. అధికార పార్టీపై ప్రతిపక్షం తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ, ఈ అంశాలు మరింత వేడెక్కే అవకాశం కనిపిస్తుంది.

# మోమిన్ పేట్ నంది వాగు ప్రాజెక్ట్ దశ మారనుందా..!-మోమిన్ పెట్






**మోమిన్ పేట్ ఆగస్టు 5 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పెట్ మండలంలోని నంది వాగు ప్రాజెక్ట్ దశ మారనుందా..! గత నెల 9వ తేదీన సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ బృందం ఢిల్లీ నుంచి వచ్చి నంది వాగు ప్రాజెక్టును పరిశీలించి దాని మరమ్మతుల గురించి తగు సూచనలు సలహాలు చేశారు నంది వాగు ప్రాజెక్టు ద్వారా 2.650 ఎకరాల భూమి సాగు చేసుకునేందుకు 1970 సంవత్సరంలో నిర్మించారు కానీ కుడి ఎడమ కాలువలు, వాటి డిస్ట్రి బ్యూటరీస్ సుమా రుగా 25 కిలోమీటర్లు వేరు పూడుకు పోయి సాగు విస్తీర్ణం600 ఎకరాలకు పడిపోయింది వందల ఎకరాలు బీళ్లుగా వదిలేశారు. గత ప్రభు త్వం దేనిని పట్టించుకొ లేదు కానీ ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చొర వతో నంది వాగు ప్రాజెక్టును పూర్తిగా పునరుద్ధ రించేందుకు వాటితో పాటు గణేష్ ఘాట్ బతు కమ్మ మెట్లు మినీ ట్యాంక్ బండ్ నిర్మించేందుకు ప్రతిపాదనాలు సిద్ధం చేస్తున్నారు సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ బృందం సూచనల మేరకు అలాగే నంది వాగు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల రైతుల సూచనలు సలహాలు స్వీక రించి సర్వే చేసి ప్రతిపాదనాలు సిద్ధం చేస్తు న్నారు ప్రాజెక్టులోని ప్రధాన కాలువలు తూములు చెరువు కట్ట అలుగు కింది భాగాలు మరమ్మతులు అవసరమైన ప్రాంతాలను ఇంజ నీర్స్ పరిశీలించారు నాణ్యతకు అత్యంత ప్రాధా న్యం ఇస్తూ అన్ని మరమత్ పనులు చేపడతా మన్నారు ప్రాజెక్ట్ పరిస్థితిని అంచన వేసిన విషయం తెలిసింది పరిపాలన అనుమతులు టెండర్ ప్రక్రియ పూర్తిచేసే మరమతు పనులు ప్రారంభం కానున్నాయి నంది వాగు ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో పునరుద్ధరణ జరిగి సాగునీటి సరఫరా మెరుగు పడి ఆయకట్టు రైతులకు విశేష ప్రయోజనం చేకూరుతుంది అంటు న్నారు త్వరలో నంది వాగు ప్రాజెక్ట్ రూపురే ఖలు మారుతున్నాయి అన్నారు త్వరలో పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు ఇరిగేషన్ ఏఈఈ రవితేజను వివరణ కోరగా త్వరలో మరమతుల మరమ్మతులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

# టి.జి.ఐ.సి. ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల పట్టాల పంపిణీ





**కోడంగల్ ఆగస్టు 5 ప్రజా జ్యోతి :** టి.జి.ఐ.సి. ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన లగచెర్ల, హకీంపేట్, పోలెపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల స్థలాల పట్టాలను కొడంగల్ నియోజకవర్గం బసి రెడ్డి ఫంక్షన్ హాలు నందు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధితో పాటు భూములు కోల్పోయిన రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ఇండ్ల స్థలాల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు.

ఇండ్ల స్థలాల పట్టాలు పొందిన రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ సేకరణకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన పునరావాస, పునర్నిర్మాణ చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

టి.జి.ఐ.సి. ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన కొడంగల్ నియోజకవర్గంలోని లగచెర్ల, హకీంపేట్, పోలెపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఇండ్ల స్థలాల కేటాయింపునకు డ్రా నిర్వహించారు. గ్రామాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:

**- హకీంపేట్ (అసైన్డ్ భూములు) :**
175 మంది లబ్ధిదారులకు 17 సార్లు డ్రా నిర్వహించారు.
**- హకీంపేట్ (పట్టా భూములు):**
113 మంది లబ్ధిదారులకు 16 సార్లు డ్రా నిర్వహించారు.
**- లగచెర్ల (అసైన్డ్ భూములు):**
54 మంది లబ్ధిదారులకు 7 సార్లు డ్రా నిర్వహించారు.
**- లగచెర్ల (పట్టా భూములు) :**
173 మంది లబ్ధిదారులకు 31 సార్లు డ్రా నిర్వహించారు.
**- పోలెపల్లి (అసైన్డ్ భూములు) :**
38 మంది లబ్ధిదారులకు 6 సార్లు డ్రా నిర్వహించారు.

మొత్తంగా 432 మంది లబ్ధిదారులకు డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా, 121 మంది లబ్ధిదారులకు నేరుగా (డైరెక్ట్ అలాట్‌మెంట్) ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించబడ్డాయన్నారు.మొత్తం 553 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయగా, ఇందుకోసం మొత్తం 77 సార్లు డ్రా నిర్వహించారు, భూములు కోల్పోయిన రైతుల పునరావాసానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శక విధానంలో ఇండ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లగ చెర్ల, హకీంపేట్, పోలె పల్లి, రోటి బండ తండా రైతుల సహకారం తో 553 పట్టాల పంపిణీ కార్యక్రమం పారదర్శ కంగా నిర్వహించడం జరిగిందన్నారు. అందరి సహకారం తో 230 ఎకరాలలో ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఎడుకేషన్ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

త్వరలోనే ఇండస్ట్రీయల్ పార్క్ వస్తుందని, 501 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్డు ఏర్పాటు కు మీ అందరి సహకారమందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి స్నేహ మెహర,ప్రజా ప్రతి నిధి తిరుపతి రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, అదనపు ఎస్ పి రాజేష్ మీనా, ఆర్ డి ఓ అనిత, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ గుప్తా , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబ య్య గౌడ్,హకీంపేట్, లగ చెర్ల, పోలె పల్లి సర్పంచ్ లు, రవీంద్ర, చంద్రయ్య, వెంకట్రాములు గౌడ్,కృష్ణం రాజు,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పరిశుభ్రతతోనే వ్యాధులకు చెక్..

- పరిగి గర్ల్స్ హైస్కూల్‌లో "సఫాయి అప్నావ్ - బీమారీ భాగావో" అవగాహన సదస్సు
- వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా నివారణకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్



**పరిగి, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో బుధవారం "సఫాయి అప్నావ్, బీమారీ భాగో" (పరిశుభ్రత పాటించండి–రోగాలను తరిమికొట్టండి) పేరిట పారిశుద్ధ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత, మున్సిపల్ కమిషనర్ కె.మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కమిషనర్ కె.మల్లేష్ మాట్లాడుతూ, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం హెల్త్ అసిస్టెంట్ రాఘవేందర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థినులతో పారిశుద్ధ్య ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి విద్యార్థిని తమ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు, హెల్త్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి గుడి వివాదంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందన



**షాద్‌నగర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని సీఎస్కే వెంచర్స్‌లో బీరప్ప స్వామి గుడి స్థలానికి సంబంధించిన వివాదంపై వచ్చిన కథనాల నేపథ్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం ఘటనాస్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీరప్ప గడ్డలోని బీరప్ప స్వామి దేవాలయం కురుమ, గొల్లలతో పాటు సబండ వర్గాల ప్రజలు ఆరాధించే పవిత్ర క్షేత్రమని పేర్కొన్నారు. వెంచర్ నిర్వాహకులు ప్లాట్ల విక్రయాల సమయంలో దేవాలయ అభివృద్ధి కోసం కొంత స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చినా, అది పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. భక్తులు దేవాలయాన్ని విస్తరించి 12 పిల్లర్లతో మూడు గర్భగుడులు నిర్మించేందుకు ముందుకు వచ్చారని, అయితే అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన కొందరు యజమానులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే వివరించారు.

ఈ సమస్యకు రాజకీయాలకు అతీతంగా పరిష్కారం చూపేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ప్లాట్ యజమానులు, భక్తులు, కుల పెద్దలు, గ్రామ పెద్దలతో కలిసి చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

తెలిసి లేదా తెలియక ప్లాట్లు కొనుగోలు చేసిన వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటూ, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు.

## మురుగు నీటి సమస్యతో అప్రమత్తం.. భాగ్యనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

- 18వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్ ఆధ్వర్యంలో నిర్వహణ
- ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ
- శిబిరాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వేశ్వర్



**షాద్‌నగర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో మురుగు నీరు నిల్వ ఉండటంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 18వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్ ఆధ్వర్యంలో కాకతీయ హైస్కూల్ ఆవరణలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో షాద్‌నగర్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, ఏరియా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ, ఏఎన్ఎం డాక్టర్ లక్ష్మి, ఆశా కార్యకర్తలు ఇందిరా, జ్యోతి తదితరులు పాల్గొని ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, జ్వరం తదితర పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. శిబిరాన్ని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వేశ్వర్ , కౌన్సిలర్ పెంటయ్య సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భాగ్యనగర్ కాలనీలో నెలకొన్న మురుగు నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమల నివారణ చర్యలు పాటించాలని సూచించారు. కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. మురుగు నీటి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్‌రెడ్డి,

ఎండపల్లి, ఆగస్టు 5,ప్రజా జ్యోతి



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవడంతో పాటు, జాబితాలో ఉన్న వివరాలను పరిశీలించి ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక మైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా ఓటరు జాబితాలో వివరాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చివరి తేదీ సమీపిస్తున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత అధికారులను సంప్రదించాలని వారు కోరారు,

## పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కొడిమ్యాల, ఆగస్ట్ 05,(ప్రజాజ్యోతి):
మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, జగిత్యాల ప్రధాన





శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్ సూచించారు. బుధవారం మండలంలోని పూడూరు,అరెపల్లి,నమిలికొండ,గోపాలరావుపేట గ్రామాల్లో రైతు పొలాలను సందర్శించి వరి, పత్తి, పసుపు, మొక్కజొన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా పంటల్లో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో కాలిబాటల నిర్వహణ, ముదిరిన నాట్ల పైభాగాన్ని కత్తిరించడం ద్వారా మొక్కల పెరుగుదల మెరుగుపడటంతో పాటు చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. పత్తిలో రసం పీల్చే పురుగులు, మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు శాస్త్రవేత్తలు సూచించిన మందులను వినియోగించాలని రైతులకు సూచించారు. వర్షాల నేపథ్యంలో ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్‌పామ్, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్‌తో పాటు పలువురు అధికారులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో తల్లిపాల వారోత్సవాలు


కొడిమ్యాల, ఆగస్టు 05,(ప్రజాజ్యోతి):
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని 10వ అంగన్వాడీ



కేంద్రంలో, నాచుపల్లి–4 అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి,అర్చన తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి, పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండేళ్ల వరకు అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమాల్లో నాచుపల్లి సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి, వార్డు సభ్యుడు సోగాల శ్రీను, ఏఎన్ఎం శకుంతల మహేశ్వరి, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ప్రజ్ఞ స్కూల్ విద్యార్థుల ఎంపిక

బుగ్గారం,ఆగస్టు 5(ప్రజాజ్యోతి ): బుగ్గారం మండలంలోని ప్రజ్ఞ యూపీఎస్ విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.



జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్–8, అండర్–6 విభాగాల 60 మీటర్ల పరుగు పోటీల్లో ప్రజ్ఞ పాఠశాలకు చెందిన ముత్యాల విధిష పటేల్ మరియు విరాట్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఈ నెల 7, 8 తేదీల్లో హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ పోటీల్లో జిల్లా తరఫున పాల్గొనేందుకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు.
ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్లు ప్రమోద్ కుమార్, మల్లేష్, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# చంద్రునిపై అడుగు పెట్టిన మొదటి వ్యక్తి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్

వేములవాడ,ఆగస్టు,5:ప్రజాజ్యోతి.
చంద్రుడి పై అడుగుడిగిన తొలి వ్యోమగామి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ 96వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ఆర్మ్ స్ట్రాంగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి విద్యార్థులకు చంద్రునిపై తొలిసారి అడుగుపెట్టిన అంతరిక్ష వ్యోమగామి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ గురించి వివరించడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "1969 జూలై 21న, జిఎంటి 02: 56 గంటలకు, చంద్రునిపై అడుగుపెట్టిన మొదటి వ్యక్తి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ అయ్యాడని, 19 నిమిషాల తర్వాత ఆల్డ్రిన్ కూడా అతనితో కలిశాడని, వారిద్దరూ లూనార్ మాడ్యూల్ వెలుపల సుమారు రెండు గంటలపాటు కలిసి గడిపారని, ఫోటోలు చూస్తూ మరియు భూమిపై పరీక్షించడానికి 21.5 కిలో గ్రాముల చంద్రుని పదార్థాన్ని సేకరించారని,'ఇక్కడ పడింది చిన్న అడిగే కావొచ్చు.
కానీ మానవాళికి ఇది అతి పెద్ద ముందడుగు' చంద్రునిపై మొదట అడుగుపెట్టినప్పుడు అమెరికా వ్యోమగామి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ చెప్పిన మాటలవి. సరిగ్గా జాబిల్లిపై మానవుడు కాలుమోపి 57 ఏళ్లు పూర్తి అవుతున్నాయని, 1969 జూలై 20న



అపోలో– 11 అంతరిక్ష నౌక ద్వారా నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ జాబిల్లిపై అడుగుపెట్టి సరికొత్త చరిత్ర లిఖించాడని, అప్పటివరకు అసాధ్యం అనుకున్న జాబిల్లి ప్రయాణాన్ని సుసాధ్యం చేసిన అమెరికా ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసిందని,చంద్రుడు ఉన్నన్ని రోజులు వ్యోమగాముల పాదముద్రలు అలాగే మిగిలి ఉండే అవకాశం ఉందని, దీనికి కారణం చంద్రుడిపై వాతావరణం లేకపోవడం అంటే అక్కడ గాలి లేదు, వాన లేదు, నదులు కానీ ఇతరత్రా ఏ విధంగానూ పారే నీరుగాని లేవని, కాబట్టి మనోళ్ళ పాదముద్రలు కొట్టుకుపోయే అవకాశం లేదని, చంద్రుడు మీద అగ్నిపర్వతాలు లేవని, అందువల్ల లావా ఉప్పొంగి ఈ పాదముద్రల్ని కప్పేసే అవకాశం కూడా లేదని, అయితే చంద్రుడి మీద తరచూ పడే ఉల్కల నుండి వ్యోమగాముల పాదముద్రలకి ప్రమాదం రావచ్చని, అలాగే సౌర వాయువులు కూడా మెల్లమెల్లగా, చాలా చాలా నెమ్మదిగా, లక్షలాది ఏళ్ల కాలంలో ఈ పాదముద్రలని తుడిచి వేయవచ్చని, మొత్తం మీద 57 ఏళ్ల కిందట నీల్ ఆర్మ్ స్ట్రాంగ్, అతని సహచరులు చంద్రుడు పై విడిచిన అడుగుజాడలు నేటికీ మిగిలి ఉండే అవకాశం పుష్కలంగా ఉందని, అవి అలాగే మరిన్ని తరాలపాటు ఉండే అవకాశం కూడా చాలా ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి ఎదుర్కోలు ఉత్సవం

కథలాపూర్, ఆగస్టు 5(ప్రజాజ్యోతి):
మండలంలోని తాండ్రియాల గ్రామంలో వెంకన్న స్వామి ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా జరిగింది. శ్రీవారి మండపం నుండి ఎదుర్కోలు బుధవారం గజరాల ఏకాంతంగా సాగింది. వేద మంత్రోచ్చారణలతో అర్చకులు సీతారాం పంతులు ఆధ్వర్యంలో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఎదుర్కోలు కార్యక్రమాన్ని మేళ తాళాల మధ్య శోభాయమానంగా గజరాల గుట్ట నుండి నిర్వహించారు. అర్చకులు సీతారాం వెంకన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏళ్ల తరబడి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అర్చకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వెంకన్న స్వామి విలసిల్లిన వైభవం తండ్రి యొక్క నివాసం అని, సాక్ష్యాత్తు వెంకటేశ్వరుని నివాస ప్రదేశం అని వెంకటేశ్వరుని కథనం గురించి గ్రామస్థులకు తెలియజెప్పారు.



అఖండ భారత దేశంలో నిత్య అభిషేక సేవ తాండ్రియాల స్వామి వారికి మాత్రమే నిరహిస్తున్నామని అర్చకులు సీతారాం తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామస్థులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామంలోని పురా వీధుల గుండా పల్లకి సేవపై ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శివాని, ఉపసర్పంచ్ జనార్దన్, దేశవేని గంగాధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

### ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది

వేములవాడ,ఆగష్టు5:ప్రజాజ్యోతి:
వేములవాడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా



పోచమ్మ బోనాలు తరతరాలుగా వస్తున్న ఆచారం ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో పోచమ్మ తల్లికి బోనాలు నిర్వహించడం జరుగుతుంది ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తిశ్రద్ధలతో డప్పు వాయిద్యాలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు అధిక దిగుబడి రావాలని రైతన్నలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు కార్యక్రమంలో పాల్గొని బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ గౌడ కులస్తులు బత్తిని ఎల్లయ్య గౌడ్, వెంగళ శ్రీకాంత్ గొల్లపల్లి వేణు విక్కుర్తి అంజయ్య, రవిచంద్ర గౌడ్ రాము గౌడ్ దేవయ్య గౌడ్ తిరుపతి గౌడ్,గౌడ సంఘం సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు

## ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రగతి వివరాలను సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలుసుకుంటూ క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహవినియోగాలకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు అందించామని వివరించారు. మల్లన్నపల్లి, గుమ్లాపూర్ గ్రామాలలో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నందున ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, అలాగే ఈ గ్రామాలలో చాలా మంది భూమి ఉండి పట్టాలు లేక వ్యవసాయం చేసుకుంటున్న రైతులు యాప్ ద్వారా యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పలువురు సర్పంచ్ లు ఆయా గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న జీపీ,వివో బిల్డింగ్ లు, రోడ్లు మంజూరు పూర్తి చేయాలని, అవసరమైన గ్రామాలలో కొత్తవి మంజూరి చేయాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, పేదలకు ఇండ్లు, గృహవినియోగదారులకు గృహజ్యోతి వర్తింపజేయాలనీ కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, అన్ని పనులకు నిధులు మంజూరి చేశామని పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని వెల్లడించారు. వరద కాలువ నుంచి ఓ టీ ల ద్వారా గ్రామాలకు నీళ్లు అందించే పనులు త్వరలో పూర్తి చేసి ప్రజల తాగు నీటికి, రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.అంతకు ముందు 15 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, ప్రమాద వశాత్తు మరణించిన రెండు రైతు కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున ప్రమాద భీమా ప్రోసీడింగ్ లు అందజేశారు. తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్ కుమార్, పలు గ్రామాల సర్పంచ్ లు, ఏ ఓ మమత, హార్టికల్చర్ అధికారి స్వాతి, విద్యుత్ ఏఈ లు చంద్రయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నర్మాల ఎగువ మానేరును సందర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

గంభీరావుపేట ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):
గంభీరావుపేట మండలంలోని నర్మాల ఎగువ మానేరు జలాశయాన్ని బుధవారం సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి గౌడ్ మరియు జిల్లా కార్యదర్శి





గాండ్ల బాలలక్ష్మి ఆయన వెంట పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, నర్మాల ఎగువ మానేరులోకి సమృద్ధిగా నీరు చేరడం ఈ ప్రాంత రైతులకు శుభపరిణామమని అన్నారు. జలాశయంలో నిల్వయ్యే నీరు రైతులకు సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు, ప్రజలకు తాగునీటి భద్రతను కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, ప్రజలకు తాగునీటి భద్రత కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, బంగ్లా రాజు గౌడ్, ఎల్ల బాలకృష్ణ ,గౌరీ శంకర్, దేశెట్టి రాజశేఖర్, టేకుమల్ల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

చొప్పదండి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):
గర్భిణీ స్త్రీలు, బాలింతలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్ అన్నారు. గుమ్లాపూర్



లో సర్పంచ్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని సూచించారు. శిశువులకు ఆరు నెలలు నిండిన తర్వాత బాలామృతం ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎన్ఎం, ఆశ, వివోఏలు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను అవమానించే వ్యాఖ్యలు సరికావు.. బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్, ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనానికి వేసిన రంగుల అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చడం దురదృష్టకరమని అన్నారు. జాతీయ త్రివర్ణ



పతాకంలోని రంగులను పాకిస్తాన్‌తో పోల్చడం దేశభక్తి కాదని, అలాంటి వ్యాఖ్యలు జాతీయ జెండాను అవమానించినట్లేనని విమర్శించారు. బీజేపీ నాయకులు అభివృద్ధి అంశాలపై మాట్లాడకుండా మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ కండువాల్లో కూడా ఆకుపచ్చ రంగు ఉందని, నిజంగా అభ్యంతరం ఉంటే ముందుగా ఆ రంగును తొలగించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్‌ను దేశద్రోహులుగా చిత్రీకరించడం తగదని అన్నారు. త్రివర్ణ పతాకాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీజేపీ జిల్లా, మండల అధ్యక్షులపై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు.
ఈ సమావేశంలో తాజా మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, ఆరుట్ల మహేష్ రెడ్డి, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, లీగల్ సెల్ కన్వీనర్ సారుగు రాకేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోవర్ధన్, కొండాపూర్ యారటి కరుణాకర్, బండి శ్రీకాంత్, చాకలి బాబు, ఏద్దెండి మహేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు భాను, సారుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాచేపల్లిలో వరి క్షేత్ర ప్రదర్శన



**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజా జ్యోతి :** మండలంలోని నాచేపల్లి గ్రామంలో కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం వరి క్షేత్ర ప్రదర్శన ను నిర్వహించారు. వరి పంటలో కలుపు మందు నివారణ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కోరమాండల్ కంపెనీ ప్రతినిధి ఆశోక్ మాట్లాడారు...ఈ సీజనల్ లో వరి సాగు చేస్తున్న రైతులు కలుపు మందు కోసం డెసిమేట్ ను వాడాలని సూచించారు. ఈ మందు కేవలం 140 గ్రాముల మందు ఎకరానికి సరిపోతుందన్నారు. వరి నాటిన వారం రోజులలో ఫెర్టిలైజర్ లేదా ఇసుక తో కలిపి చల్లుకోవాలని సూచించారు. దీని వలన కలుపు నివారణ తో పంట దిగుబడి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జోనల్ మేనేజర్ హుస్సేన్ బాషా, టెరిటరీ మేనేజర్ రవీందర్, కంపెనీ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

### సకల పోషకాలు కలిగినవి
## తల్లిపాలు: సిడిపిఓ సత్యవతి
◆ ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





**సత్తుపల్లి ఆగస్టు05(ప్రజా జ్యోతి)** సకల పోషకాలు తల్లిపాలలో ఉంటాయని సత్తుపల్లి సిడిపిఓ సత్యవతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఆమె మండల పరిధిలోని రామానగరం, పట్టణంలోని అయ్యగారి పేటలో అంగన్వాడి సెంటర్ 5 నందు సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలను, ఫ్లెక్సీలు చార్ట్ లతో విస్తృతంగా ప్రచారం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలలో సకల పోషకాలు ఉంటాయని, బిడ్డకు తల్లి ఎప్పటికప్పుడు తాజా పాలను, సరిపోయే ఉష్ణోగ్రతతో అందిస్తుందని, అందుకనే బిడ్డ ఆరోగ్యంగా, దృఢంగా, ఉంటారని, బిడ్డ పుట్టిన నాలుగైదు రోజుల వరకు ముర్రుపాలు వస్తాయని, వాటిని బిడ్డకు పట్టించడం వల్ల ఎదుగుదలకు,ఇన్ఫెక్షన్లకు రాకుండా కాపాడతాయని అన్నారు. అంతేకాకుండా తల్లిపాలు తాగిన పిల్లలు చురుకుగా ఉంటారని, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన వారి మధ్య అపారమైన బంధం ఏర్పడుతుందని, బిడ్డ మంచిగా, క్షేమంగా ఉండాలంటే కచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలని, తల్లులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వీర కుమారి,హెచ్ వి శారా రాణి,టీచర్లు రాధా, కమల ,కుమారి ,అరుణ, కమల, నాగరాణి ,సర్వేశ్వరి, భారతి ,సుజాత ,స్వాతి , సౌభాగ్యం,బి ఎల్ ఏలు ఒంటెద్దు సాయిలు, రాంబాబు , ఆశాలు జమలమ్మ, జమాయమ్మ ,చిన్నారులు, ఆయాలు పాల్గొన్నారు.

### నిధులు..నియామకాలు..
## సామాజిక న్యాయం దిశగా ఉద్యమించాలి
◆ జిల్లాలో టీజేఎస్ ను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయండి
◆ టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ ప్రో కోదండరామ్





**“నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నిధులు.. నియమాకాలు... నీళ్లు, సామాజిక న్యాయం దిశగా ఉద్యమించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ ప్రో.కోదండరామ్ సూచించారు. టీజేఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గా ఎన్నికైన మాదాసు శ్రీనివాసరావు హైద్రాబాద్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ను ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడారు..ఖమ్మం జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతం బూత్ కమిటీ నుంచి మండలం, పట్టణాలలో అన్ని కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. సామాజిక న్యాయం దిశగా జనసమితి జెండా కింద ప్రజలను ఏకం చేయాలని సూచించారు. పార్టీని క్షేత్ర స్థాయిలో తిరుగులేని శక్తి గా నిలపాలని సూచించారు. జిల్లాలో పార్టీని బహుజన ప్రజా ఉద్యమాల వేదికగా తీర్చిదిద్దటానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని నూతన అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షుడు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్, గోపగాని శంకర్రావు, మేకపోతుల నర్సయ్య, జిల్లా నాయకులు మందడి వెంకటేశ్వరరావు, తీగ రాములు, మోహన్ రావు, నాగేశ్వరరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామంలో ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో కాంక్రీట్ పనులకు శ్రీకారం



**చింతకాని ఆగస్టు 05 ప్రజాజ్యోతి :**గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో గ్రామస్తులు, అఖిలపక్ష నాయకుల సహకారంతో సుమారు రూ. 1.50 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాంక్రీట్ పనులను ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా శివాలయం పూజారి దాములూరి వెంకటేశ్వర శర్మ గారు ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలస్యం వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, నాయకులు వంకాయలపాటి గొపాలరావు, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చా మంగపతిరావు, సిరిసాని రమణప్రసాద్ ,పడిశాల మైసయ్య, ఏటుకూరి శిరీష -రవి, మరియు ,వార్డు మెంబర్లు గువ్వల వీరదాసు,కంభం సునీత-శేషయ్య, చెట్టిపోగు నరేష్,గంధం ఇందిరా- కృష్ణ ,అనగాని జనకి-శ్రీను, బాలకుమార్,అన్నెపాగు రవి, మగం వెంకటేశ్వర్లు, గురజాల జయకుమార్, ఎస్.కె. రజియా బేగం -నాగుల్ మీరా మరియు నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, ,మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జి ఆలస్యం బసవయ్య,ఆలస్యం పెద్ద బ్రహ్మం, వంకాయలపాటి సత్యం, అంబాల వెంకన్న,సిలివేరు సైదులు, సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి రౌతు అప్పారావు, కందరబోయిన కొండలు, నాయకులు ఆలస్యం రవి, తటుకూరి వెంకట నరసయ్య, ఎరదేశి గోపాలరావు, వంకాయలపాటి రమణ, మునుకుంట్ల లాలు, మాగం పుల్లయ్య, వంకాయలపాటి వెంకన్న, ముప్పిడి వెంకన్న,గౌర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు ఇమ్మడి కాశయ్య, ఆలస్యం శంకర్, రామిరెడ్డి, చిర్ర లింగబాబు, తోట శేషయ్య, ఏసు గోపయ్య రొయ్యల వెంకటనరసయ్య, మరికంటి విమోచనరావు, తురక హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయండి
◆ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల



**చింతకాని ఆగస్టు 05 ప్రజాజ్యోతి :** కేంద్రంలో బిజేపి వ్యతిరేకపాలనను నిరసిస్తూ జాతీయ పార్టీ పిలుపు మేరకు ఈ నెల 6 నుంచి 13 వరకు సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తుపాకుల సైదులు అధ్యక్షతన జరిగిన చింతకాని మండల కౌన్సిల్ సమావేశంలో జమ్ముల మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ప్రజల త్యాగాలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్రమోడి ప్రభుత్వం అంబానీ, అదానీ లాంటి పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెడుతున్నారన్నారు. 100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటాలు త్యాగాలతో కార్మికవర్గం సాధించుకున్న 44 సంక్షేమ హక్కుల చట్టాలు రద్దుచేసి 4 లేబర్ కోడ్లు తీసుకొచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విదానాలను ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పకుండా దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారన్నారు. మతం పేరుతో అధికారంలోకి వచ్చి ఆ రాములోరి సొమ్మునే దోచేస్తున్నారన్నారు. ప్రజల జీవితాలలో వెలుగుల కోసం బీజేపీ ప్రభుత్వప్రజా వ్యతిరేక విదానాలను నిరసిస్తూ జిలాల్లో నేటి నుంచి 13 వరకు పోరుయాత్ర సాగుతుందని. చింతకాని మండలంలో ఈ నెల 8న చిన్నమండవ లో యాత్ర మొదలవుతుందని, ఈ యాత్రలో జిల్లా నాయకత్వం పాల్గొంటుందని, మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై యాత్రను జయప్రదం చేయాలన్నారు. సుమారు 100 బైక్ లతో యాత్రలో పాల్గొనాలన్నారు. సెప్టెంబర్ 1న డిల్లీ లో జరిగే భారీ ర్యాలీలో మండలం నుంచి పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జున్ రావు, కూచిపుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాల్ రావు,జిల్లా కాన్సిల్ సభ్యులు కన్నెబోయిన విజయమ్మ, నారపోగు హేమ, మండల కౌన్సిల్ సభ్యులు తాళ్లూరి యాదగిరి,గోగుల ఆది, గుండ్ల బేబీ రాణి, జిఎస్ఆర్ ఆంజనేయులు,అంజయ్య, గోగుల వెంకన్న బండి పుల్లారావు,చాట్ల రమేష్, నారపోగు నాగార్జున,చాట్ల రమేష్,తుమ్మలూరి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల
## పరిష్కారానికి దశలవారీ పోరాటాలు విజయవంతం చేయాలి
◆ టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు పిలుపు



**ఆళ్ళపల్లి,ఆగస్టు 5(ప్రజా జ్యోతి)** టిపిటిఎఫ్ ఆళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు బి. బోజ్యా అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం యూఎస్పీసీ ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారీ ఉద్యమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. జీఓ-25 సవరణ, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయుల నియామకం, బదిలీలు, పదోన్నతులు, సీపీఎస్ రద్దు, పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏ విడుదలతో పాటు పలు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆగస్టు 7న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో మెమోరాండాల సమర్పణ, ఆగస్టు 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబరులో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ‘చలో అసెంబ్లీ’ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమరం లాలయ్య, కుంజ రామయ్య, ఎన్. రామకృష్ణ, కొమరం వసంతరావు, యాప హరినాథ్, బి. బోజ్యా, బి. శ్రీను, కుమార్ రాజా, బి. చిన్న తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక ఓటరు జాబితా
## సవరణలో రాజకీయ పార్టీల సహకారం కీలకం
◆ మరణించిన, వలస వెళ్లిన, నివాసం మార్చుకున్న ఓటర్ల వివరాల ధృవీకరణకు సహకరించాలి
◆ జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 5,(ప్రజా జ్యోతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో రాజకీయ పార్టీల సహకారం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, నివాసం మార్చుకున్న ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు పొడిగించడంతో అదనపు సమయం లభించిందని, ఆ సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని మిగిలిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన పురోగతిని వివరిస్తూ, మొత్తం 9,96,198 మంది ఓటర్లకు సంబంధించి 8,60,051 ఎన్యూమరేషన్ ఫారాలు (86.33 శాతం) డిజిటైజ్ కాగా, 1,29,263 ఫారాలు (12.98 శాతం) అన్-కలెక్టబుల్‌గా నమోదయ్యాయని తెలిపారు. దీంతో డిజిటైజ్ చేసిన ఫారాలు, అన్-కలెక్టబుల్ ఫారాలు కలిపి మొత్తం 9,89,314 ఫారాల ప్రక్రియ పూర్తై జిల్లా 99.31 శాతం పురోగతి సాధించిందన్నారు. ప్రస్తుతం కేవలం 6,884 ఫారాలు (0.69 శాతం) మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్ల వివరాలు నేరుగా ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటరు జాబితాలో చేరుతాయని తెలిపారు. అన్‌మ్యాప్డ్ కేసులను ప్రత్యేకంగా పరిశీలించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలో మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, నివాసాన్ని మార్చుకున్న ఓటర్ల వివరాలను ధృవీకరించి సంబంధిత ఆధారాలతో ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు, ఏఎస్‌డీ, డీఎస్ఈ జాబితాలను మరోసారి పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు లేదా లోపాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరిగిందో లేదో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించాలని, అవసరమైతే రీ-వెరిఫికేషన్ నిర్వహించి లోపాలను సరిదిద్దేందుకు సహకరించాలని కోరారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, రీ-అరేంజ్‌మెంట్ ప్రక్రియను కూడా గడువులోగా పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. పాత, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలకు బదులుగా కొత్త భవనాలు అందుబాటులో ఉంటే వెంటనే సమాచారం అందించాలని, పాఠశాల పేరు లేదా భవనం మారిన సందర్భాల్లో సంబంధిత ప్రతిపాదనలు పంపాలని కోరారు. అలాగే 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు లేదా జనాభా మార్పులు అధికంగా ఉన్న ప్రాంతాలను రేషనలైజేషన్ కోసం ప్రతిపాదించాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తుండగా, ఆగస్టు 10లోగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై విచారణ, పరిష్కార ప్రక్రియ చేపట్టి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్‌కు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేసి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్,కాంగ్రెస్ పార్టీ శ్రీనివాసరెడ్డి, బిజెపి అండ్ కృష్ణ, శివ, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, సిపిఐ బాలరాజు ఇతర గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### బిడ్డ అభివృద్ధికి తల్లిపాలే
## జీవనాధారం సూపర్వైజర్ రజిని





**సత్తుపల్లి ఆగస్టు05 (ప్రజా జ్యోతి)** బిడ్డ అభివృద్ధికి తల్లిపాలే జీవనాధారం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా 18 వార్డులో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని టీచర్ పానేం రాణి విస్తృతంగా ప్రచారం చేశారు. ఫ్లెక్సీలు , చార్టులతో తల్లిపాలు గురించి ర్యాలీ తీసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లిపాల అవగాహన కార్యక్రమాన్ని ముగ్గుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు ,తల్లి పాలు విశిష్టత కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో సకల పోషకాలు ఉన్నాయని,తల్లి పాలు అమృతంతో సమానమని, పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు పాలు అందించి, అనంతరం వేరే ఆహారాన్ని అందించాలని అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణీలు ,ఆయాలు ఉన్నారు.

### అనారోగ్యంతో ఉన్న ప్రజాజ్యోతి
### విలేకరి గాడెపల్లి వీరభద్రంను పరామర్శించిన
## డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 5,(ప్రజాజ్యోతి)** పాల్వంచలో సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి విలేకరి గాడెపల్లి వీరభద్రం ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని పాల్వంచ కు తీసుకు వచ్చిన సందర్భంగా డి.సి.ఎం.ఎస్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ఆయనను పరామర్శించారు. బుధవారం టీచర్స్ కాలనీలోని వీరభద్రం స్వగృహంలో ఆయనను శస్త్రచికిత్స విషయమై అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని భాగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, ఖూూ 327 యూనియన్ నాయకులు చిరతాని సాయిబాబు, యోగ ట్రైనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత
◆ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ఒక యూనిట్ రక్తం పలువురి ప్రాణాలను కాపాడగలదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి కేసులు, తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు రక్తం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అలాంటి సమయంలో స్వచ్ఛంద రక్తదాతలు అందించే రక్తం ఎంతోమందికి ప్రాణదాతగా నిలుస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ఏడాదికి కనీసం ఒకసారి అయినా రక్తదానం చేయాలని సూచించారు. యువత సేవా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, వైద్యుల పర్యవేక్షణలో పూర్తిస్థాయి జాగ్రత్తలు తీసుకుని రక్తాన్ని సేకరిస్తారన్నారు. అనంతరం పలువురు ఉత్సాహంగా రక్తదానం చేశారు. రక్తదాతలను ఎమ్మెల్యే అభినందించి, వారి సేవా భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, డిఎస్పి యు వెంకన్న బాబు, వైస్ చైర్మన్ పెండేల రాజు, వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్, సీఐ తాటిపాముల సురేష్, వార్డు కౌన్సిలర్లు కొర్లపాటి కిరణ్, మెరుగు కార్తీక్, కో ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొళ్ళ సూర్యం, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కలకలం

పరకాల, ఆగస్టు 05, (ప్రజా జ్యోతి):

పరకాల మండలం పోచారం గ్రామ శివారులో గంజాయితో సంచరిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని 114 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 4న పోచారం గ్రామ శివారులోని మాటు కట్ట సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి బ్యాగ్‌తో పారిపో వడానికి ప్రయత్నించారు. వెంటనే వారిని పట్టుకుని తనిఖీ చేయగా బ్యాగ్‌లో గంజాయి లభ్యమైంది.పంచుల సమక్షంలో బ్యాగ్‌ను పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. క్లూస్ బృందం సహాయంతో తూకం వేయగా మొత్తం 114 గ్రాముల డ్రై గంజాయి ఉన్నట్లు నిర్ధారణ అయింది. అలాగే వారి వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు జన్ను నేస్తం అలియాస్ రాకేశ్ (20), ఇప్ప హేమంత్ (19)గా గుర్తించారు.

వీరు జంగాలపల్లి ప్రాంతానికి చెందిన రాజేశ్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, అందులో కొంత వెల్లంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురికి విక్రయించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన గంజాయిని తాగే ప్రయత్నం చేస్తున్న సమయంలో పట్టుబడ్డారని వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జైలుకు తరలించారు. ఈ కేసును ఛేదించి గంజాయి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ పీ. పవన్, కానిస్టేబుళ్లు ఎస్. నాగరాజు, ఎస్. రామకృష్ణ, పి. సురేష్, వి. భాస్కర్లను పరకాల ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏసీపీ సతీష్ బాబు, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అభినందించారు.

## దత్తత గ్రామాలపై ఉన్నత భారత్ అభియాన్ సందర్శన

### గ్రామాల అభివృద్ధి పరిస్థితులపై విశ్లేషణ

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):

"ఉన్నత్ భారత్ అభియాన్" భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన జాతీయ కార్యక్రమంలో యు బి ఏ కమిటీ బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి, పొన్నాల, నాంచార్ పల్లి, వెల్కటూర్, బక్రి చెప్యాల దత్తత గ్రామాలలో పర్యటించి వివరాలను సేకరించారు. ఉన్నత





విద్యాసంస్థలను గ్రామీణ అభివృద్ధిని భారతదేశంతో అనుసంధానం చేసి కాలేజీలు ఐఐటి ఎన్ఐటీలు విశ్వవిద్యాలయాల్లోని జ్ఞానం టెక్నాలజీని ఉపయోగించి గ్రామాల అభివృద్ధికి సహకారం చేయడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యం అని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రస్తుతానికి సిద్దిపేట అర్బన్ మండలంలోని ఐదు గ్రామాలను దత్తత తీసుకొనిస్థానిక స్థానిక సమస్యల పరిష్కారం స్వావలంబన విద్యార్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై నివేదికను రూపొందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. గాంధీజీ గ్రామ స్వరాజ్ కలను సాకారం చేయడానికి ఈ కమిటీ ఉద్దేశించిందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ రాజిత, ఇంద్రజ, సభ్యులు రామారావు, శేఖర్, లక్ష్మీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్ లు పురుమాళ్ల నరసింహారెడ్డి జక్కుల శ్రీలత శ్రీనివాస్ చింతల శ్రీనివాస్ యాదవ్ అమ్మల వెంకటయ్య ఉప సర్పంచ్ లు సృజన సంపత్ యాదవ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో డయల్ 112 సేవలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

డీజీపీ మాట్లాడుతూ.. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, టిజిఐసిసి నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్ట్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు. యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్‌లో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో జివికె వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.





# జోక్యం చేసుకోండి

మొదటిపేజీ తరువాయి..

ప్రకారం 148మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందన్నారు. ముంపులోనూ 50 శాతం నదీగర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని కేంద్ర మంత్రి పాటిల్‌కు సీఎం వివరించారు. 148మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితేగ్రావిటీద్వారా కావల్సినంత నీరు సరఫరాచేయలేమని, కాబట్టి150 నుంచి 152మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను సీఎం కోరారు. తుమ్మిడిహెట్టివద్ద150 నుంచి 152మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరాతో విద్యుత్ వినియోగం భారం ఉండదని, ఈ నేపథ్యంలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. ఈ అంశంపై సాధ్యమైనంతత్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్యసమావేశం ఏర్పాటు చేయాలని జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పూర్తిగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీటి వసతి ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రధానమంత్రికార్యాలయం నుంచి లేఖ అందిందని జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలోసమావేశం ఏర్పాటు చేసి తొలుత తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల



పక్రియప్రారంభిస్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి తెలియజేశారు. ఆ తర్వాత తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తాననిజలశక్తి మంత్రి ముఖ్యమంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లురవి, వేంనరేందర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వప్రత్యేకప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారుఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ.శ్రీధర్ పాల్గొన్నారు.

ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్వీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు. ఇకపోతే ప్రధాని మోదీని తిడితే భాజపా రాష్ట్రాల్లో ఒక్క కేసు అయినా పెట్టారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానిని దూషిస్తే తమ ప్రభుత్వం కేసు నమోదు చేసిందని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఒక డీఎస్పీని బదిలీ చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని.. అధికారిని బదిలీ చేయడం ప్రభుత్వానికి ఉన్న అధికారమని పేర్కొన్నారు. తన పరిధిలో ఉంది కాబట్టే బదిలీ చేశానని చెప్పారు. భాజపా నేతలు కూడా అసభ్యంగా దూషిస్తున్నారని సీఎం విమర్శించారు. కాక్రోచ్ జనతా పార్టీని, విద్యార్థులను అంతకంటే ఎక్కువే దూషించారని పేర్కొన్నారు.

## క్షుద్ర పూజలపై హరీష్ వివరణ ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

నిజామాబాద్‌లో టీఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. 'పక్క రాష్ట్రాల్లో చేసిన పూజలపై హరీశ్‌రావు స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకోకుండా క్షుద్ర పూజలు చేయడం శ్రేయస్కరం కాదు. నాకు ఇచ్చిన లీగల్ నోటీసులపై సరైన సమయంలో సమాధానం చెబుతానని, దీనికి భయపడే ప్రసక్తి లేదన్నారు.



రాష్ట్రాభివృద్ధి దృష్ట్యానే దీనిపై మాట్లాడుతున్నాం. నాకు ఎవరిపైనా వ్యక్తిగత కక్ష లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలో మంగళవారం సాయంత్రం ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలోని బోనాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నారు. తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు బోనాల పండగ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణ, మేయర్ ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ ప్రెసిడెంట్‌నగేశ్ రెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు, శేఖర్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కడుపు రగులుతోంది





మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ ప్రభుత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతులు తెస్తే.. ఆ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే, జీఆర్ఎంబీ ఎజెండాలో పెట్టాడు.కాళేశ్వరం, సీతారామ లాంటి 7 ప్రాజెక్టులు రద్దు చేయండి.. తెలంగాణ నోటికాడ ముక్క లాక్కొండని ప్రతిపాదించారు. దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. ఈనెల 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని జిఆర్ఎంబి సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీఆర్ఎంబీలో రెండు రాష్ట్రాలుంటాయి. కేంద్రప్రభుత్వం చైర్మన్‌గా ఉంటే.. ఓవైపు తెలంగాణ ఇంజనీర్లు, మరోవైపు ఏపీ ఇంజనీర్లు ఉంటారు.. జీఆర్ఎంబీలో ఈ ఎజెండా తయారవుతుంటే తెలంగాణ ఇంజనీర్లు ఏం చేస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒకవేళ తెలంగాణ ఇంజనీర్లు రేవంత్ రెడ్డికి చెప్పినా ఆయన పట్టించుకోలేదా..? అసలు ఈ ఎజెండా ఎట్లా వచ్చింది. ఇచ్చిన ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని అడిగే ధైర్యం ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కడిది. ఇది ఎజెండాలో పెట్టే జీఆర్ఎంబీకి ఎక్కడిది..? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ అంటే ఎట్లా కనబడుతుంది మీకు. త్యాగాల పునాదుల మీద, పోరాటాల మీద సాధించుకున్న ఈ తెలంగాణ నీళ్ల కోసం జరిగిన ఈ ఉద్యమంలో కేసీఆర్ కష్టపడి 383 టీఎంసీల గోదావరి జలాలను మేం అనుమతులు తెచ్చినమన్నారు. తెచ్చిన అనుమతులు రద్దయితయా..? అని హరీశ్ రావు అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 ఏండ్లలో ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతి తేలేదు.. ఒక్క టీఎంసీకి కూడా మీకు క్లియరెన్స్‌లు తేలేదు. మీరొచ్చిన తర్వాత డీపీఆర్‌లు రిటర్న్ వచ్చినయి. సమ్మక్క బ్యారేజ్, పాలమూరు ఎత్తిపోతల పథకం డీపీఆర్ రిటర్న్ వచ్చింది. వార్ధా డీపీఆర్ రిటర్న్ వచ్చింది ఒక్కో ప్రాజెక్టు వాపసు వస్తున్నాయి. పైగా బీఆర్ఎస్ తెచ్చిన అనుమతులు రద్దు చేయాలనే ఎజెండా వచ్చింది. ఎంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇదని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఆగస్టు 25న ఎంతో కష్టపడి సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు సాధించిందని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆ సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఉరి వేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా 47 టీఎంసీల సమ్మక్క సాగర్ ప్రాజెక్టును వదులుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోరగా, తెలంగాణ ప్రభుత్వం దానికి అంగీకరించిందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నీళ్ల వాస్తవానికి ప్రస్తుత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్ నగర్‌కు వెళ్తాయని, అయినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తాము ఈ అంశాన్ని లేవనెత్తిన రెండు రోజులకే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన ఏడు అనుమతులను రివ్యూ చేస్తామని కేంద్రం చెబుతున్నప్పటికీ బీజేపీ నేతలు ఏమాత్రం స్పందించకపోవడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భయపడి కేంద్ర మంత్రులు పెదవులు మూసుకుంటున్నారని, దీనిపై బీజేపీ వెంటనే స్పందించకపోతే తెలంగాణ ప్రయోజనాల కోసం మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## కుటుంబ కలహాలతో తండ్రి రాక్షసత్వం

హైదరాబాద్,ఆగస్ట్5(ప్రజాజ్యోతి):

నగరంలోని గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో కన్న తండ్రి.. నాలుగేళ్ల కుమారుడిపై దారుణంగా దాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తండ్రి సల్మాన్.. కొడుకు అర్మాన్‌ను ఓ పిల్లర్‌కు బలంగా కొట్టి నేలపై పడేశాడు. అంతటితో ఆగకుండా బాలుడిని లారీ కిందకు నెట్టేందుకు ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు బాలుడిని కాపాడారు. తీవ్రంగా గాయపడిన అర్మాన్‌ను వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు గుడిమల్కాపూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని నిందితుడు సల్మాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. సల్మాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది.

## ఇంటర్ కాలేజీలకు ఎన్‌వోసి తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

నకిలీ ఎన్‌వోసి ల విషయంలో హైడ్రా, ఇంటర్మీడియట్ బోర్డు సీరియస్‌గా ఉన్నాయని అభిలాష అభినవ్ వెల్లడించారు. ఈ వ్యవహారంపై ఇంటర్మీడియట్ బోర్డు స్థాయిలో అంతర్గత విచారణ కూడా చేపడుతున్నట్లు బోర్డుకు సమర్పించాయి. ఈ విషయం గుర్తించిన అధికారులు దీనిపై విచారణ చేపట్టగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. దీంతో నకిలీ పత్రాలు సమర్పించిన ఎనిమిది ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఘటనపై లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఫోర్జరీ, నకిలీ పత్రాల సృష్టి తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హైడ్రా పేరుతో నకిలీ ఫైర్ నో అ÷-జబెక్షన్ సర్టిఫికెట్లు



తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫేక్ ఎన్‌వోసి ల వ్యవహారంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అభిలాష అభినవ్ తెలిపారు. కాలేజీల అనుమతులకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు ఏవైనా సందేహాలు ఉంటే వెబ్‌సైట్ ద్వారా తనిఖీ చేసుకోవచ్చని సూచించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 3 వేలకుపైగా ఇంటర్మీడియట్ కాలేజీలు అనుమతులు పొందినట్లు ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ తెలిపారు. మరోవైపుహైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎనిమిది ప్రైవేటు కాలేజీలు.. రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేశాయి. హైడ్రా పేరును దుర్వినియోగం చేస్తూ నకిలీ ఫైర్ ఎన్‌వోసీలను సృష్టించిన కళాశాలలు.. వాటిని ఇంటర్మీడియట్ సృష్టించి ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు గుర్తించిన అధికారులు 8 ప్రైవేటు జూనియర్ కాలేజీలపై కేసు నమోదు చేశారు. ఈ పత్రాల ఆధారంగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నించినట్లు వెల్లడైంది.

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయడంతో లేక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో తెల్లాపూర్, చిక్కడపల్లి, ఎస్ఆర్ నగర్, మెహిదీపట్నం, బర్కత్‌పురా ప్రాంతంలోని 8 ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఈ ఫోర్జరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఆయా కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డుకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఇదే తరహాలో సమర్పించిన మరో 60 ప్రైవేటు కాలేజీ ఫైర్ ఎన్‌ఓసీలను కూడా అధికారులు స్క్రూటినీ చేస్తున్నారు. వాటి ప్రామాణికతపై విచారణ కొనసాగుతోందని, దర్యాప్తులో మరిన్ని అక్రమాలకు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.





Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967